జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



కృష్ణ | గురువారం 23 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :190 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:37 । సూర్యాస్తమయం: 6:30 చంద్రోదయం: 1:33 । చంద్రాస్తమయం: 1:05 తిథి: శుద్ధ నవమి ఉ. 8:31 వరకు, తదుపరి దశమి నక్షత్రం: విశాఖ రా. 3:35 వరకు, తదుపరి అనురాధ యోగం: శుభం రా. 10:10 వరకు, తదుపరి శుక్లం కరణం: కౌలవ ఉ. 8:31 వరకు, తదుపరి తైతిల రా. 9:14 వరకు, తదుపరి గరజ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు

- ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్ సింగ్ ఫైర్
- యువతను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్న రక్షణ మంత్రి
- యువతకు అన్యాయం జరగనివ్వబోమని రాజ్‌నాథ్ భరోసా
- విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని హామీ
- చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని వ్యాఖ్య
- ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వీధుల్లో కాకుండా సభలో వెల్లడించాలని హితవు

## ఆరు వారాల గరిష్ఠానికి ముడి చమురు



- 95 డాలర్లు దాటిన బ్రెంట్ క్రూడ్
- అంతర్జాతీయ ఉద్రిక్తతలు, సరఫరా ఆందోళనలే కారణం
- ద్రవ్యోల్బణం, రవాణా ఖర్చులపై ప్రభావం చూపే అవకాశం
- ఒపెక్ దేశాల నిర్ణయాలపై ఆధారపడనున్న మార్కెట్ గమనం

## నీట్‌పై చర్చకు సిద్ధం



- రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకోవద్దు
- గతంలో కాంగ్రెస్, యూపీఏ హయాంలో ఎన్నో రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగాయన్న నడ్డా
- బంగాల్, కర్ణాటకలోనూ ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని వ్యాఖ్య

### భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి

# ప్రధాని మోదీకి ఆహ్వానం

- భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాలని ప్రధాని మోదీకి ఆహ్వానం
- ఢిల్లీలో ప్రధాని మోదీతో సమావేశమైన సీఎం చంద్రబాబు
- భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాలని ప్రధానిని ఆహ్వానం
- ఆగస్టు 1న ప్రారంభోత్సవానికి వస్తానని చంద్రబాబు బృందానికి చెప్పిన ప్రధాని



**అమరావతి**

సీఎం చంద్రబాబు ఢిల్లీలో బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రధాని మోదీ సహా పలువురు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి రావాలని ప్రధానికి సీఎం ఆహ్వానం పలికారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలపై కేంద్రమంత్రులతో చర్చించారు. గోదావరి - కావేరి అనుసంధానంపై రాష్ట్రాలతో చర్చించాలని సీఎం కోరగా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారు. ఆగస్టు 1న జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తానని ప్రధాని చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో విజయనగరం - మిగతా3లో

## మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్ట్

- వైఎస్సార్సీపీ శ్రేణుల ఆందోళన
- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని నివాసంలో సీదిరి అప్పలరాజు అరెస్టు
- కుమారుడు చేసిన యాక్సిడెంట్ కేసును తప్పుదోవ పట్టించారని అభియోగం
- అసలు నిందితుడైన కొడుకును తప్పించి, మరొకరిని బలిచేసిన వైనం



**అమరావతి**

వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పోలీసులు అరెస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అప్పలరాజును అదుపులోకి తీసుకున్నారు. సీదిరి అరెస్ట్ విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు, ఆయన అనుచరులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పోలీసుల చర్యను వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగడంతో ఆయన ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇటీవల సీదిరి అప్పలరాజు - మిగతా3లో



### 22-ఏ నిబంధన సరళీకృతం చేస్తూ

# కొత్త జీవో

- 5 రకాల భూములకు విముక్తి: మంత్రి అనగాని
- వెబ్‌ల్యాండ్‌లో అన్ని వివరాలు పొందుపరుస్తామన్న మంత్రి అనగాని
- పట్టా భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ 22-ఏలో ఉండేందుకు వీల్లేదని స్పష్టం
- ఏపీఎస్ఎఫ్‌సీ ఉన్న భూములనూ 22-ఏ నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొన్న అనగాని

**అమరావతి**

వైఎస్సార్సీపీ హయాంలో పొరపాటున లేదా అక్రమంగా 22ఏ జాబితాలో చేర్చిన 5 రకాల భూములకు విముక్తి కల్పించామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 22ఏ నిబంధన సరళీకృతం చేస్తూ కొత్త జీవో నేటి నుంచి అమలు చేస్తున్నట్లు చెప్పారు. 22ఏ నిర్వహణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ పరిధిలో ఉంటుందని స్పష్టం చేశారు. - మిగతా3లో

### తాగునీటి సమస్య రాకుండా

# ముందస్తు చర్యలు



- ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశం
- "తాగు నీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న పల్నాడు, ప్రకాశం ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాజెక్టులు జీవనాధారం
- నిర్ణీత గడువులోపు ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ తాగు నీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలి

**అమరావతి**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధార పథకంలో భాగంగా పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాల పనులు నిర్ణీత గడువులోపు పూర్తి కావాలని ఆదేశించారు. మెగా వాటర్ గ్రిడ్ - మిగతా3లో



## 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు.. ఒక్కరికీ శిక్ష లేదు

- 7.5 కోట్ల విద్యార్థులు ప్రభావితమయ్యారని వ్యాఖ్య
- ఒక్క కేసులోనూ శిక్ష పడలేదని విమర్శ
- విద్యార్థుల డిమాండ్లు సమంజసమేనంటూ మద్దతు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- ప్రధాని క్షమాపణ చెప్పాలని రాహుల్ పట్టు

# 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు.. ఒక్కరికీ శిక్ష లేదు

**న్యూఢిల్లీ:** భారతదేశ విద్యా వ్యవస్థను మోదీ ప్రభుత్వం నాశనం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. విద్యార్థుల డిమాండ్లు పూర్తిగా చట్టబద్ధమైనవని, వాటిపై రాజీ పడటానికి ఆస్కారం లేదని తేల్చిచెప్పారు. విద్యార్థుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నీట్--యూజీలో అవకతవకలు జరిగాయని, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ ధర్మేంద్ర ప్రధాన్ ఎందుకు రాజీనామా చేయడం లేదని నిలదీశారు. నిరసనకు దిగిన విద్యార్థులు ఉగ్రవాదులు కాదని.. వారు కేవలం నిష్పక్షపాతమైన విద్యా వ్యవస్థ కావాలని కోరుతున్నారని చెప్పారు. పరీక్షల్లో అక్రమాల వల్ల నష్టపోయిన వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాల్సిందేనని పేర్కొన్నారు. విద్యార్థులపై దాడికి బాధ్యులైన ప్రతి ఒక్కరినీ జవాబుదారీగా చేయాలన్నారు. రాహుల్ గాంధీ బుధవారం ఢిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దేశంలో విద్యా వ్యవస్థ రిగ్గింగ్‌కు గురైందని, అది సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం 'చలో సంసద్' నిరసన సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దాడికి సంబంధించిన వీడియోను రాహుల్ ప్రదర్శించారు. ప్రభుత్వం, పాలకులు భయాందోళనలో ఉన్నారని, అందుకే విద్యార్థులను, ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ఇంకా ఏం మాట్లాడారంటే..



**విద్యార్థుల డిమాండ్లు నెరవేర్చాలి..**

"ప్రధానమంత్రి నివాసం వద్ద మంగళవారం శాంతియుత నిరసనలో పాల్గొన్న నన్ను బలవంతంగా ఈడ్చేశారు. భౌతిక దాడి చేశారు, నిర్బంధించారు. అవన్నీ నేను లెక్కచేయను. అవి చాలా చిన్న విషయాలు. ప్రజల ఆకాంక్షలను వ్యక్తం చేయడమే నా పని. ఇప్పుడున్న విద్యా వ్యవస్థ వల్ల పేదలు ఇబ్బంది పడుతుండగా, ధనవంతులు పేపర్ లీక్‌లతో పరీక్షల్లో ఉత్తీర్ణులవుతున్నారు. ఈ పరిస్థితి కచ్చితంగా మారాలి. విద్యార్థులు లేవనెత్తిన మూడు డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. విద్యార్థులపై దాడి చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలి.

**విద్య పేరిట దోచుకుంటున్నారు**

మన విద్యార్థులకు ఇలా ఎందుకు జరుగుతోంది అన్నదే ప్రశ్న. భద్రతా దళాలు వారిపై ఆయుధాలు గురిపెట్టడానికి, దాడి చేయడానికి విద్యార్థులు చేసిన తప్పేంటి? వారు ఈ దేశం తమకు ఇవ్వాల్సిన వాటిని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు. న్యాయబద్ధమైన విద్యా వ్యవస్థ కావాలని అంటున్నారు. విద్యా వ్యవస్థలో లోపాల వల్ల పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంతులేని ఒత్తిడికి గురవుతున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా వ్యవస్థల్లో ఒకటిగా పేరుగాంచిన మన విద్యా వ్యవస్థ నేడు లోపాలమయంగా మారిన సంగతి అందరికీ తెలుసు. గత దశాబ్ద కాలంలో 152 సార్లు ప్రశ్నపత్రాల లీకేజీలు జరిగాయి. కానీ, ఒక్కరికి కూడా శిక్ష పడలేదు. విద్యా వ్యవస్థ వైఫల్యం కారణంగా 7.5 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారు. సమాజంలో ఒక వర్గం వ్యక్తులు మన విద్యా వ్యవస్థను, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారు. మన దేశంలో కుటుంబాలు విద్య కోసం చేసే వార్షిక వ్యయం రూ.1.32 లక్షల కోట్లు. ఇది రూ.1.4 లక్షల కోట్ల విద్యా బడ్జెట్‌కు దాదాపు సమానం. విద్య పేరిట కుటుంబాలను దోచుకుంటున్నారు. దేశంలో తయారీ రంగం మూతపడింది, పరిశ్రమల్లో అవకాశాలు లేవు, కార్పొరేట్ ఉద్యోగాలు లేవు. ఇక మిగిలిన ఏకైక మార్గం ప్రభుత్వ ఉద్యోగం మాత్రమే. అవి కూడా దక్కకుండా విద్యావ్యవస్థను ధ్వంసం చేశారు" అని రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు.

**జితేంద్ర సింగ్ గురించి చర్చ అనవసరం**

కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తనపై చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ కొట్టిపారేశారు. జితేంద్ర సింగ్‌ను 'అప్రస్తుత వ్యక్తి'గా అభివరి?ణంచారు. నీట్--యూజీపై చర్చకు రాహుల్ తొలుత అంగీకరించి, తర్వాత మాట మార్చారని, ప్రధాని మోదీ రాజీనామా చేయాలంటూ పట్టుబట్టారని జితేంద్ర సింగ్ మంగళవారం ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై రాహుల్ బుధవారం స్పందించారు. "జితేంద్ర సింగ్ తనకు నచ్చిన ఎలాంటి విషయాన్నైనా ఊహించుకోవచ్చు. అలా ఊహించుకోవడానికి ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఉంది. దాని గురించి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు"అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి ఆరోపణల గురించి ఇప్పుడు మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. ఆయన గురించి చర్చ నిరర్థకమని పేర్కొన్నారు.

**పది రెట్లు దాడి చేసినా ఐ డోంట్ కేర్**

ప్రతి ప్రభుత్వంలోనూ నాయకత్వం మానసికంగా కుప్పకూలిపోయే సమయం వస్తుంది. ఇప్పుడు అదే జరిగింది. పోలీసులు నాతో ఎలా ప్రవర్తించారనేది నాకు అనవసరం. నేను పట్టించుకోను. నాతో ఐదు రెట్లు దారుణంగా ప్రవర్తించినా పట్టించుకోను. విద్యా వ్యవస్థపై, పత్రాల లీకేజీలను అరికట్టడంపై, పిల్లలకు చెల్లించాల్సిన ఖర్చులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. నా విషయంలో నచ్చింది చేసుకోండి. ఐదు రెట్లు కాదు కదా పది రెట్లు దాడి చేసినా ఐ డోంట్ కేర్. పోలీసులు నాతో ప్రవర్తించిన తీరువల్ల ఎన్నో విషయాలు నేర్చుకుంటాను. దెబ్బలు తినడం నాకు అలవాటే. అది సమస్యేమీ కాదు. ఇప్పుడంతా బాగానే ఉంది. ఒకటి రెండు దెబ్బలు తినడం పెద్ద విషయం కాదు. ఇంకా ఎన్నో దెబ్బలు తినడానికి సిద్ధంగా ఉన్నాను. పోలీసులు నన్ను ఈడ్చుకెళ్లి అక్కడి నుంచి తొలగించారు. అయితే, ఈ ప్రభుత్వాన్ని తొలగించమని నా చెవిలో చెప్పారు. ఆ భావన వారిలో ఉంది. జరిగిన దానిపై పోలీసులు కూడా సంతోషంగా లేరు. విద్యార్థులపై దాడి చేయడం దేశ భవిష్యత్తుకు వ్యతిరేకమైన నేరమని వివేకవంతులైన కొందరు పోలీసు సిబ్బంది భావిస్తున్నారు. నిరసనకారుల్లో తమ పిల్లలను చూసుకుంటున్నారు.

# సిట్ నివేదిక తర్వాతే సీఈవో నియామకం

అయోధ్య రామమందిర ధార్మిక వ్యవహారాలను పర్యవేక్షించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ 9 మందితో కూడిన ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో అయోధ్యకు చెందిన ఐదుగురు సాధువులు, వేరే ప్రాంతాల నుంచి నలుగురు సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు అయోధ్య రామాలయం విరాళాల చోరీ వ్యవహారం తర్వాత రెండోసారి సమావేశమైన ట్రస్ట్ సభ్యులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రామాలయంలో అర్చకత్వం నిర్వహించే పూజారుల కోసం ఓ శాశ్వత శిక్షణ సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ట్రస్టు కోశాధికారి గోవింద్ దేవ్ గిరి వెల్లడించారు. ఈ సంస్థలో శిక్షణ పూర్తి చేసుకున్న అర్చకులకు ట్రస్ట్ ద్వారా ధ్రువపత్రాలను అందజేస్తామని తెలిపారు. ట్రస్ట్ సీఈవో పదవికి దేశవ్యాప్తంగా 5 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించేందుకు నెల రోజుల సమయం పట్టే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుత పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా ఓ అంతర్గత కార్యదర్శిని నియమించాలని సమావేశంలో నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. రామాలయ విరాళాల దుర్వినియోగానికి సంబంధించి సిట్ తుది నివేదిక ఇంకా తమకు అందలేదన్న గోవింద్ దేవ్ గిరి సిట్ నివేదిక తర్వాతే సీఈవో నియామకంపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ధర్మకర్తల మండలి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలోనే, శ్రావణమాసంలో వచ్చే భక్తుల కోసం చేయాల్సిన ఏర్పాట్లు, ఖాళీగా ఉన్న ధర్మకర్తల పదవుల భర్తీ సహా, పలు పరిపాలనా, ఆర్థిక సమస్యలను కూడా సమీక్షించారు. ఈ సమావేశం తర్వాత ట్రస్ట్ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్?, కోశాధికారి గోవింద్? దేవ్? గిరి విలేకరులతో మాట్లాడారు. "రామ మందిరానికి సంబంధించిన అన్ని మతపరమైన వ్యవహారాలను పర్యవేక్షించడానికి ఒక శాశ్వత మత కమిటీని ఏర్పాటు చేయాలని ట్రస్ట్ నిర్ణయించింది. ఈ కమిటీలో 9 మంది సాధువులు ఉంటారు. వీరిలో ఐదుగురు అయోధ్యకు చెందినవారు కాగా, నలుగురు బయటివారు ఉంటారు" అని గోవింద్ దేవ్ గిరి తెలిపారు.



**వైష్ణవ-రామానంది నిబంధనల అమలు!**

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యుడు, నిర్మోహి అఖాఢా అధిపతి దినేంద్ర దాస్ బుధవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయ ట్రస్ట్‌లో ఖాళీగా ఉన్న మూడు స్థానాల్లో ఒక దానికి దివంగత ట్రస్టీ బిమ్లేంద్ర మోహన్ ప్రతాప్? మిశ్రా కుమారుడిని నియమించాలని కోరారు. దీనితోపాటు ఆలయ పూజా విధానాలు, ఆచారాలు కచ్చితంగా వైష్ణవ-రామానంది సంప్రదాయం ప్రకారమే జరగాలని తాను ట్రస్ట్ ముందు ప్రతిపాదించినట్లు తెలిపారు. వైష్ణవ సంప్రదాయంలోని ఈ విధానం ప్రకారం, శ్రీరాముడిని సర్వోన్నత దేవుడిగా పూజిస్తారు. ఈ సంప్రదాయం సంత్ రామానంద కాలం నుంచి వస్తోంది. అయోధ్యలోని మిగిలిన ఆలయాల తరహాలోనే ఈ రామాలయంలో కూడా రోజువారీ పూజలు, ఇతర కార్యక్రమాలు ఈ వైష్ణవ-రామానంది సంప్రదాయం ప్రకారమే జరుగుతాయి. అయితే దక్షిణ భారతదేశంలో అనుసరించే రామానుజాచార్య సంప్రదాయం ఇక్కడకు తీసుకురావడంపై కొన్ని వర్గాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైనట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

మరోవైపు మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌ను తిరిగి ట్రస్టులోకి తీసుకువచ్చే విషయమై ఏమైనా చర్చ జరిగిందా? అని విలేకరులు ప్రశ్నించగా, ఆ విషయంపై తనకు ఎలాంటి సమాచారం లేదని దినేంద్ర దాస్? చెప్పారు. అయితే ట్రస్ట్ తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ ఆమోదయోగ్యమేనని అన్నారు. అలాగే అయోధ్య రామమందిర విరాళా దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో ప్రారంభించిన శుద్ధీకరణ ప్రక్రియ అనేది ఒక ఆచారమని, ఇది మరో రెండు మూడు రోజులపాటు కొనసాగుతుందని దాస్? చెప్పారు. "ప్రాయశ్చిత్తంగా చేస్తున్న ఈ శుద్ధీకరణ ఆచారం ఇప్పటికే సానుకూల ఫలితాలను ఇస్తోంది. మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి" అని చెప్పారు.

# నీట్‌పై చర్చకు విపక్షాలు పట్టు

నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ వివాదం, నిరసనకారులపై పోలీసుల చర్య, ప్రతిపక్ష నాయకుల నిర్బంధం పార్లమెంట్ లో మరోసారి తీవ్ర దుమారం రేపింది. ఈ అంశాలపై రాజ్యసభలో రూల్ 267 కింద అన్ని కార్యక్రమాలను నిలిపివేసి తక్షణ చర్చ చేపట్టాలని విపక్షాలు పట్టుబట్టాయి. అయితే ప్రభుత్వం అందుకు అంగీకరించకపోవడంతో సభలో ప్రతిష్టంభన కొనసాగుతోందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత నేతృత్వంలో పలువురు విపక్ష పార్టీల సభ్యులు రూల్ 267 కింద నోటీసు సమర్పించినట్లు జైరాం రమేశ్ తెలిపారు. జులై 20న విద్యార్థుల శాంతియుత నిరసనల సందర్భంగా పోలీసులు అధిక బలప్రయోగానికి పాల్పడ్డారనే ఆరోపణలపై చర్చ జరపాలని వారు కోరినట్లు చెప్పారు. నీట్ అంశంపై రూల్ 267 కింద చర్చ నిర్వహించేందుకు ప్రభుత్వం నిరాకరించడమే రాజ్యసభలో ప్రతిష్టంభనకు ప్రధాన కారణమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి ఈ అంశంపై మౌనం వీడాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌పై కూడా చర్చ జరగాలని విపక్షం కోరుతోందన్నారు. అయితే రాజ్యసభలో రూల్ 267 ప్రకారం సభలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలను నిలిపివేసి అత్యవసర ప్రజా ప్రయోజన అంశంపై వెంటనే చర్చ చేపట్టే అవకాశం ఉంటుంది. అయితే రూల్ 176 కింద స్వల్పకాలిక చర్చ మాత్రమే నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో రూల్ 267 కిందే చర్చ జరగాలని విపక్షం పట్టుబడుతుండగా, ప్రభుత్వం మాత్రం సభా నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని చెబుతోంది. లాఠీచార్జ్, టియర్ గ్యాస్, పెల్లెట్ గన్స్, షాక్ బ్యాటన్లు, వాటర్ క్యానన్ల వినియోగంపై సభలో సమగ్ర చర్చ జరగాలని విపక్షం డిమాండ్ చేసింది. అలాగే జులై 21న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర విపక్ష నేతలను అదుపులోకి తీసుకున్న ఘటనపైనా వివరణ కోరింది. కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ నీట్-సీబీఎస్ఈ పరీక్షల లీకేజీ అంశంపై వాయిదా తీర్మానం ద్వారా చర్చ జరగాలని అన్ని విపక్ష పార్టీలు ఏకగ్రీవంగా నిర్ణయించాయని తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు భవిష్యత్తులో ప్రశ్నపత్రాల లీకేజీని అరికట్టేందుకు సమగ్ర కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చకు దూరంగా పారిపోతోందని విమర్శించారు. సభ పదేపదే వాయిదా పడుతోందని, రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనలకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇచ్చిందని చెప్పారు.

చర్చకు సిద్ధమే: కేంద్రం

మరోవైపు ప్రభుత్వం మాత్రం నీట్? అంశంపై చర్చ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. గత మూడు రోజులుగా చర్చకు సిద్ధమని అధికారికంగా తెలియజేస్తున్నామని చెప్పారు. అయితే ఏ నిబంధన కింద చర్చ జరపాలన్న అంశాన్ని అన్ని పార్టీల ఫ్లోర్? లీడర్లు కలిసి నిర్ణయించాలని సూచించారు. దేశ యువతకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశమైనందున ఫలవంతమైన చర్చ జరగాలని ప్రభుత్వం కోరుకుంటోందన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజల ముందుకు తీసుకురావడానికి కూడా ఈ చర్చ ఉపయోగపడుతుందని వివరించారు.

## నీట్‌పై చర్చకు సిద్ధం




నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పేపర్ లీక్‌తో సంబంధమున్న అన్ని అంశాలపై సమగ్ర చర్చకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. విపక్షాలు అడిగే ప్రశ్నలకు పార్లమెంటులో సమాధానాలు ఇస్తామన్నారు. అయితే, విపక్షాలు చీటికిమాటికి గోల్‌పోస్టు మారుస్తున్నాయని, విద్యార్థుల భవిష్యత్ గురించి తమకు పూర్తి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు.

గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేపర్లు లీక్ అయ్యాయని, యూపీఏ హయాంలో ఎన్నో రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగాయని నడ్డా వ్యాఖ్యానించారు. విద్యార్థుల అంశాన్ని రాజకీయంగా వాడుకోవటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కొన్ని అంశాలనే టార్గెట్‌గా చేసుకుని రాహుల్‌గాంధీ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. హిమాచల్‌ప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగిందని, తెలంగాణలో ఇంటర్ పేపర్, కేరళ, తమిళనాడులో పేపర్లు లీక్ అయ్యాయని తెలిపారు. బంగాల్, కర్ణాటకలోనూ ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. కానీ, బీజేపీ ప్రభుత్వం మాత్రం బాధ్యయుతంగా వ్యవహరిస్తోందని తెలిపారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న నిరసనల నేపథ్యంలో నడ్డా దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మీడియాకు వివరాలు తెలియజేశారు.

**పేపర్ లీక్ ఆందోళనకారులకు రాజ్‌నాథ్ సింగ్ హామీ**

విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చూసుకుంటుందని నీట్ పేపర్ లీక్ ఆందోళనకారులకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థులను విపక్షాలు కీలుబొమ్మలుగా చేసుకున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థులు, యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.

ం"దిల్లీలో జరుగుతున్న నిరసనలు తీవ్ర ఆందోళన కలిగించే విషయం. కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి మన దేశ విద్యార్థులను, యువతను రాజకీయ సాధనాలుగా వాడుకోవడానికి ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం. మోదీ నాయకత్వంలో విద్యార్థులు, యువత ఆకాంక్షలను నెరవేర్చడానికి, అలాగే వారి సంక్షేమం కోసం మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. విద్యార్థుల ప్రతి ఆందోళనను ఆలకించి, వాటిని పరిష్కరించడం మా బాధ్యత. అటువంటి మోసపూరిత ప్రయత్నాలను భారతదేశపు చైతన్యవంతమైన, తెలివైన యువత పూర్తిగా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా. వారు పురోగతి, అభివృద్ధి, దేశ నిర్మాణ మార్గాన్ని ఎంచుకుంటారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.


**యువతను తప్పుదోవ పట్టించడానికి విఫల ప్రయత్నాలు**

కొందరు ప్రతిపక్ష నాయకులు విద్యార్థుల్లో కోపావేశాలను సృష్టిస్తున్నారని రాజ్?నాథ్? ఆందోళన వ్యక్తం చేశారు. యువతను తప్పుదోవ పట్టించడానికి విఫల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటులో కాకుండా వీధుల్లో సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రతిపక్షం అనుచితమైన ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్య సమస్యలను చర్చించడానికి సరైన వేదిక పార్లమెంట్ భవనమని, అక్కడ ప్రతిపక్షానికి తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడించే పూర్తి స్వేచ్ఛ ఉందని తెలిపారు. తమ ప్రభుత్వం కూడా యువత భావాలు, ఆందోళనలను వినడానికి సిద్ధంగా ఉందని, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రతి అంశంపై అర్థవంతమైన చర్చ జరగాలని ప్రభుత్వం కూడా చెప్పిందన్నారు. సభ సజావుగా పనిచేసేందుకు ప్రతిపక్షాలు అనుమతించాలని కోరుతూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఇదిలా ఉండగా, బుధవారం ఉదయం, ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ ప్రాంగణంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్? యాదవ్, కాంగ్రెస్? ఎంపీ ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు

నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశ రాజధానిలో విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థులు, యువతను రాజకీయ ప్రయోజనాల కోసం సాధనంగా ఉపయోగించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. విద్యార్థుల ప్రతి ఆందోళనను విని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రతిపక్ష నేతలు సృష్టిస్తున్న ఆగ్రహ వాతావరణం ప్రజలను, ముఖ్యంగా యువతను తప్పుదోవ పట్టించే విఫలయత్నమేనని విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై చర్చకు ప్రభుత్వం మొదటి నుంచే సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇలాంటి అంశాలపై చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని, వీధుల్లో కాకుండా సభలోనే ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. పార్లమెంట్ సజావుగా నడిచేలా ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్, విద్యార్థుల ఆందోళనలపై చర్చ చేపట్టాలంటూ ఇండియా కూటమి సభ్యులు పార్లమెంట్ ఉభయ సభల్లో నిరసన వ్యక్తం చేశారు. దీంతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడగా, రాజ్యసభ కూడా అంతరాయానికి గురైంది. అయితే ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మరోసారి స్పష్టం చేశారు.

## ఆరు వారాల గరిష్ఠానికి ముడి చమురు



అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర గత ఆరు వారాల్లో తొలిసారిగా బ్యారెల్‌కు 95 డాలర్ల మార్కును అధిగమించింది. ప్రపంచ ఇంధన మార్కెట్లో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా సంబంధిత ఆందోళనలు, మారుతున్న డిమాండ్ పరిస్థితులే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో నెలకొన్న పరిణామాలు, ప్రధాన చమురు ఉత్పత్తి దేశాలు ఉత్పత్తిలో సర్దుబాట్లు చేయడం వంటివి ధరల పెరుగుదలకు దారితీశాయి. ఇది చమురు మార్కెట్లలో మళ్లీ అస్థిరతను సూచిస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇరాన్ మిలిటరీ స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు కొనసాగిస్తుండటంతో, ప్రతిగా ఇరాన్ కూడా బహ్రెయిన్, కువైట్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడులకు పాల్పడుతోంది. దీనికి తోడు యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు సౌదీకి సంబంధించిన నౌకలను దిగ్బంధనం చేస్తామని హెచ్చరించడంతో, ఆయిల్ ట్యాంకర్లు తమ రవాణా మార్గాలను మార్చుకుంటున్నాయి. ముడి చమురు ధరల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, రవాణా ఖర్చులపై నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇంధనం దిగుమతులపై ఆధారపడిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఇది సవాలుగా మారనుంది. ఈ నేపథ్యంలో వివిధ దేశాలు ప్రభుత్వాలు, పారిశ్రామిక వర్గాలు మార్కెట్ కదలికలను నిశితంగా గమనిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఒపెక్‌ దేశాలు తీసుకోబోయే నిర్ణయాలు, అంతర్జాతీయ ఆర్థిక సంకేతాలపై చమురు ధరల గమనం ఆధారపడి ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# నమస్తే ఎమ్మిగనూరు ప్రజా సమస్యలపై పోరుబాట 4 వ రోజు కార్యక్రమం





– ఎర్రకోట రాజీవ్ రెడ్డి

**ఎమ్మిగనూరు, జులై 22(ప్రజా జ్యోతి ):** ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి పట్టణంలోని శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణం లో 2వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరిసాల రాము ఆహ్వానం మేరకు ఆయన స్వగృహానికి వెళ్లి ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న సిరిసాల రాము గారిని ఆప్యాయంగా కలుసుకుని, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలను అభినందించారు.ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలతో, నాయకులతో, కార్యకర్తలతో నిత్యం మమేకమవుతూ వారి కష్టసుఖాలను తెలుసుకోవడమే తన రాజకీయ ప్రయాణానికి బలమని అన్నారు. ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అందరినీ కలుపుకుని ముందుకు సాగే రాజకీయ సంస్కృతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని పేర్కొన్నారు.ప్రజలతో నిరంతర అనుబంధాన్ని కొనసాగిస్తూ, నాయకులు, కార్యకర్తలతో కలిసి నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసం రాజీవ్ రెడ్డి చేస్తున్న కృషి పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజల ప్రశంసలను అందుకుంటోంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి మాచని వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్టా రంగయ్య, మాజీ వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ రియాజ్ అహ్మద్, మాజీ స్టోర్స్ డైరెక్టర్ షబ్బీర్ అహ్మద్, పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. నటరాజ్ రెడ్డి, విశ్వనాథ్ రమేష్, చేనేత మల్లి, బంగి శ్రీరామ్, మాచని సోమేశ్, పంపయ్య, మాచని రఘు, వెంకటాపురం రాజు, సోమేష్, దరాల శ్రీను, డిష్ కేశవ రెడ్డి, ఖాజా, డిష్ ప్రసాద్, ఎమ్మిగనూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కేశన్న, పేట శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కే. బాబూలాల్, చిన్నమరివీడు కృష్ణ, రాము, మధు, శివ, శ్రీను, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 24 వ తేదీన జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్ ను జయప్రదం చేయండి

– విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 22 (ప్రజా జ్యోతి)** నీట్ ప్రశ్న పత్రం లీక్ పైన ఢిల్లీ లోని జంతర్ మంథర్ వద్ద జరుగుతున్న దీక్ష కార్యక్రమం నీ భంగం కలిగిస్తూ విద్యార్థిని విద్యార్థులను పై లాఠీ ఛార్జి నిర్వహించి దానిపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చెయ్యాలని విద్యార్థి యువజన సంఘాల డిమాండ్ చేశారు.బుధవారం, స్థానిక భగత్ సింగ్ నగర్ లోని సిపిఐ యమ్ యల్ లిబరేషన్ ప్రాంతీయ కార్యాలయం నందు విద్యార్థి యువజన సంఘాల. సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏ.ఐ.యస్.ఏ జిల్లా కన్వీనర్ అనిల్, డివైయఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, ఏ. ఐ. వై. యఫ్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఆర్. వై. ఏ , నాయకులు, యస్.యఫ్.ఐ, ఏ.ఐ.యస్.యఫ్ నాయకులు మాట్లాడుతూ గత 20 రోజులుగా దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి నీట్ పేపర్ లీక్, పై దీక్షను భంగం కలిగిస్తూ అలాగే అక్రమ అరెస్ట్ లు నిర్వహించారు. అదేవిదంగా నిన్నటి దినం, చలో పార్లమెంట్ పిలుపులో భాగంగా నిరసన తెలుపుతున్నటు వంటి విద్యార్థులు లు విద్యార్థినులు, లను అతి గోరంగా టీయర్ గ్యాస్ ఉపయోగించి లాఠీ ఛార్జి నిర్వహించి, మహిళలు అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టి రక్త గాయల పాలు చేసిన కేంద్రప్రభుత్వం ప్రజాస్వామ్యం లో ప్రశ్నించే గొంతుకను , కేసులుపెట్టి, ఇష్టం వచ్చినట్టుగా హింసించి, చెయ్యడం ప్రభుత్వానికి సిగ్గు చేటు అని వా రన్నారు. వెంటనే కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి, రాజీనామా చెయ్యాలని 24 వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగు విద్యాసమస్థల బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని వారు కోరారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్ పట్టణ ఉపాధ్యక్షులు సుధాకర్ ఎస్ఎఫ్ఐ నాయకులు నాగేంద్ర విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బద్వేలులో టీడీపీ పూర్వ వైభవానికి సమిష్టిగా కృషి చేయాలి

## నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి





**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ జూలై 22 (ప్రజా జ్యోతి)** బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుండి మరింత బలోపేతం చేసి, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీలతో పాటు ముఖ్య నాయకులు భారీగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కానున్న 'డోర్ టు డోర్' (ఇంటింటికీ) ప్రచార కార్యక్రమంపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసి, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావాలని సూచించారు. ఈ ప్రచారాన్ని పూర్తి సమన్వయం, క్రమశిక్షణతో నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పనితీరును వివరిస్తూనే, ప్రజల అభిప్రాయాలు, వారి సమస్యలను తెలుసుకోవాలని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఏకపక్షంగా ఎగిరేలా ప్రతి కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా అందరూ సమిష్టిగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ - నాంపల్లి రోడ్‌లో హైటెన్షన్

గాంధీభవన్ ముట్టడికి యత్నించిన బీజేపీ నేతలు

ఉద్రిక్తతల నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టు

పోటీగా బీజేపీ కార్యాలయం ముట్టడికి యత్నంచిన కాంగ్రెస్ నేతలు

ఉద్రిక్తత, పలువురి అరెస్టు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద రాహుల్ గాంధీ నేతృత్వంలో ధర్నా చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ గాంధీ భవన్ ముట్టడికి యత్నించింది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి గాంధీ భవన్ భవన్ ముట్టడికి బయల్దేరిన కాషాయ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం సమీపంలో బారికేడ్లు వేసి బీజేపీ నేతలను నిలువరించారు. దీంతో బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కాషాయ శ్రేణులకు పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, వాగ్వాదం చోటు చేసుకుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో పాటు కాషాయ శ్రేణులను అరెస్ట్ చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్?కు తరలించారు. మరోవైపు బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు గాంధీ భవన్ వద్ద ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీలను చించివేశారు. లోక్ భవన్?ను ముట్టడించే నైతిక హక్కు కాంగ్రెస్?కు లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు. ప్రతిపక్ష నేతగా చర్చకు రమ్మంటే పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ శక్తులు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. విదేశీ కుట్రలకు రాహుల్ గాంధీ వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు.

**బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నం**

బీజేపీ నేతలు గాంధీభవన్ ముట్టడిని నిరసిస్తూ పోటీగా బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు యత్నించాయి. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్? నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు బీజేపీ ఆఫీస్ ముట్టడికి యత్నంచడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలోనే బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పరస్పరం ఒకరిపైకి ఒకరు కర్రలు, రాళ్లు రువ్వుకున్నారు. ఈ దాడిలో ఓ మహిళా కానిస్టేబుల్ కాలికి గాయమైంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు యువజన కాంగ్రెస్, ఎన్?ఎస్?యూఐ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల ముట్టడులతో భారీగా ట్రాఫిక్ జామ్? ఏర్పడింది. నాంపల్లి నుంచి ఎంజీబీఎస్? వెళ్లే మార్గంలో వాహనాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## దోమల నియంత్రణ ప్రజలందరి భాద్యత

సబ్ యూనిట్ ఆఫీసర్ - టి.నరసింహా రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 22 (ప్రజా జ్యోతి)** దోమల నియంత్రణ-ప్రజలందరి భాద్యత అని సబ్ యూనిట్ ఆఫీసర్ -టి.నరసింహా రెడ్డి అన్నారు. జులై, 01.07.2026, మొదలుకొని 31.07.2026, వరకు జరుగుతున్న, డెంగ్యూ వ్యతిరేక మాసోత్సము లో భాగంగా బుధవారం పోరుమామిళ్ల పట్టణం లో డెంగ్యూ రహిత గ్రామం, డెంగ్యూ రహిత పట్టణం కొరకు, సమాజంలో, ప్రజల భాగస్వామ్యము తో కలసి మెలసి పని చేసి, డెంగ్యూ రహిత సమాజము కోసము అందరం పాటుపడాలని వైద్యసిబ్బంది కి తెలియజేశారు.సబ్ -యూనిట్ ఆఫీసర్ టి. నరసింహా రెడ్డి, మాట్లాడుతూ, జూన్ మాసము నుంచి నవంబర్ మాసము వరకు, దోమలు ఉత్పత్తి అధికంగా ఉంటుంది కాబట్టి, ఇంటి పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవడం, ప్రతి శుక్రవారం, డ్రైడే సక్రమంగా పాటించడం, ( చెక్ ), పరిశీలించండి, ( క్లీన్ ), శుభ్రం చేయండి, ( కవర్ ), మూతలు పెట్టండి, డెంగ్యూ నివారణకు,పై మూడు పద్ధతులు, సులభమైన ఆచరణ మార్గాలని, ఆశా కార్యకర్తలకు తెలియచేశారు,అందరూ వైద్య సిబ్బంది, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వైద్య సేవలు అందించాలని, తెలియచేసారు, తదుపరి పురవీదుల యందు, జాతీయ కీటక జనిత వ్యాధులపై, ప్రజలకు అవగాహన వైద్య సిబ్బంది చే ర్యాలీ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎద్యుకేషన్ ఆఫీసర్ సాదు వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్స్, సాధు సత్యనారాయణ, బి. వి. రమణ,ఏ.యన్.యం లు, యం.యల్.హెచ్.పి లు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ మామిడి దినోత్సవం సందర్భంగా మామిడి రైతులకు సన్మానం

--రైతుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం అవసరం.

-రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి.




**రాయచోటి జూలై 22 ప్రజా జ్యోతి** ప్రపంచ మామిడి దినోత్సవం సందర్భంగా తిరుపతి వేదికగా చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు చెందిన మామిడి రైతులకు సన్మాన కార్యక్రమం అనంతరం వారితో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మూడు జిల్లాల నుంచి వచ్చిన రైతులు, రైతు నాయకులు రంగా రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మామిడి దినోత్సవం సందర్భంగా సమావేశానికి హాజరైన రైతులు, రైతు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులందరూ ఐక్యంగా పోరాడితేనే పంటల బీమా, సబ్సిడీలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు పూర్తిస్థాయిలో అందుతాయని అన్నారు. రైతులకు రావాల్సిన అన్ని హక్కులు సాధించుకునేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులపై నిరంతరం ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వాల మాటల్లో "రైతే రాజు", "రైతే దేశానికి వెన్నెముక" అని చెబుతున్నప్పటికి, ఆచరణలో రైతులకు తగిన న్యాయం జరగడం లేదని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను 90 శాతం సబ్సిడీపై అందించాలని కోరారు. రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలు రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేసి, కొత్త పంట రుణాలను వెంటనే మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా రాయచోటి ఏరియా అధ్యక్షుడు హరినాథ్ నాయుడు, రైతు సంఘ నాయకుడు నవీన్ కుమార్ రెడ్డితో పాటు మూడు జిల్లాలకు చెందిన రైతు నాయకులు, పెద్ద సంఖ్యలో మామిడి రైతులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ రెడ్డి నాయకత్వంలో బద్వేల్ టిడిపికి కొత్త జోష్



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ జూలై 22 (ప్రజా జ్యోతి)** బద్వేలు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బద్వేలు టౌన్ 19వ వార్డు విద్యానగర్‌లో బుధవారం భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సమక్షంలో వైసీపీకి చెందిన ప్రముఖ నాయకులు యాలాగల చంటయ్య యాదవ్, బుర్రి రాజా యాదవ్‌లతో పాటు దాదాపు 150 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. పార్టీలోకి వచ్చిన వారికి మంచూరు సూర్యనారాయణ రెడ్డి టీడీపీ కండువాలు కప్పి, పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. టీడీపీ సిద్ధాంతాలను, పార్టీ ప్రజామోద విధానాలను విశ్వసించే ప్రజలు, విపక్ష నాయకులు పెద్దఎత్తున పార్టీలోకి తరలివస్తున్నారని ఆయన తెలిపారు. ఈ చేరికతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# నాలుగు మండలాల టాపర్‌గా జగ్గవరం విద్యార్థిని జక్కుల సౌమ్య

## -- కలెక్టర్, ఎమ్మెల్యే,చేతుల మీదుగా 'షైనింగ్ స్టార్ అవార్డు'

**కూనవరం, జూలై 22: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం మండలం జగ్గవరం గ్రామానికి చెందిన జక్కుల సౌమ్య ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు 960 మార్కులు సాధించి నాలుగు మండలాల్లో టాపర్‌గా నిలిచింది. ఈ ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్ఠాత్మక లి'షైనింగ్ స్టార్ అవార్డు'లిను మంగళవారం రంపచోడవరంలో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ చేతుల మీదుగా అందుకుంది.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ అవార్డు ప్రదానం చేయగా, సౌమ్యకు రూ.20 వేల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లాలో అవార్డు అందుకున్న 17 మంది విద్యార్థులతో కలిసి కలెక్టర్, రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భోజనం చేసి వారిని అభినందించారు.

**పేదరికాన్ని జయించిన ప్రతిభ**

నిరుపేద కుటుంబానికి చెందిన జక్కుల సౌమ్య చిన్నప్పటి




నుంచే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేసింది. అనంతరం కూనవరం మండలంలోని టేకులబోరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఈ ఘన విజయం సాధించింది.సౌమ్య తండ్రి రాజా, తల్లి మధుమాలిని (ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయిని). తన తల్లి ప్రోత్సాహమే ఈ విజయానికి ప్రధాన కారణమని సౌమ్య తెలిపింది. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది.కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం, ఆయనతో కలిసి భోజనం



చేయడం జీవితంలో మరచిపోలేని అనుభూతిగా నిలిచిందని సౌమ్య ఆనందం వ్యక్తం చేసింది.

## కోతులుగుట్టలో రెండో విడత ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ ప్రారంభం

దోమల నియంత్రణకు వైద్యశాఖ చర్యలు



**కూనవరం, జూలై 22: ప్రజా జ్యోతి** కూనవరం మండలంలోని కోతులుగుట్ట గ్రామంలో దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణ లక్ష్యంగా రెండో విడత ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు.స్థానిక ఎంపీడీవో ఆశీర్వాదం గారు, కూనవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ చేతన్ కుమార్ ఆదేశాల మేరకు వైద్యశాఖ సిబ్బంది గ్రామంలోని ఇళ్లలో దోమల మందును పిచికారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలు ఆరోగ్యశాఖ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చని సూచించారు. ఐఆర్ఎస్ స్ప్రేయింగ్‌ను సమర్థవంతంగా అమలు చేసి ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## ప్రధాన మంత్రి పంటల బీమాలో తప్పనిసరిగా నమోదు చేసుకోండి

మండల వ్యవసాయాధికారి ఈశ్వర్ రెడ్డి




**సి.కె.దిన్నె ప్రజాజ్యోతి , జూలై 22:** చింతకొమ్మ దిన్నె మండలంలోని చిన్నకాంపల్లి, ఇప్పపెంట గ్రామాల్లో బుధవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఈశ్వర్ రెడ్డి రైతులకు పంటల బీమా, పంట నమోదు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద నోటిఫై చేసిన అన్ని పంటలకు ప్రీమియం చెల్లింపు, నమోదు గడువును జూలై 24, 2026 వరకు ప్రభుత్వం పొడిగించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా పంటల బీమాలో నమోదు చేసుకోవాలని కోరారు.అలాగే, మండలంలో పంట నమోదు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. పంటల బీమా, పంట నమోదు ద్వారా ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాల నుంచి రక్షణ పొందవచ్చని రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రిజిస్టర్ సేవా కేంద్రాలను రద్దు చేయాలి

బిసి రాజారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు



**బనగానపల్లె:జులై=22 ప్రజాజ్యోతి**రాష్ట్ర ప్రభుత్వం రిజిస్టర్ సేవా కేంద్రాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ బనగానపల్లె , అవుకు, కోవెలకుంట్లకు చెందిన డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు బుధవారం బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి అధ్యక్షులు బిసి రాజారెడ్డి గారిని కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో రిజిస్టర్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జారీ చేసిన జీవో ఎంఎస్ 396 ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆయా సబ్ రిజిస్టర్ కార్యాలయాల వద్ద డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు రెండు రోజులుగా పెన్ డౌన్ కార్యక్రమానికి పిలుపునిచ్చి నిరసన తెలియజేస్తున్నారు. అందులో భాగంగా బిసి రాజారెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు. రిజిస్టర్ సేవా కేంద్రాల వల్ల ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి రిజిస్టర్ కార్యాలయాల వద్ద ఉపాధి పొందుతున్న డాక్యుమెంట్ రైటర్లకు స్టాంపు విండర్లకు జీవనోపాధి కరువు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు దాదాపు 140 ఏళ్ల నుంచి ఉన్న డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం స్పందించి రిజిస్టర్ సేవా కేంద్రాల నిర్ణయాన్ని తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డాక్యు మెంట్ రైటర్లు వేముల రామకృష్ణయ్య, బచ్చు మధుసూదన రావు, మల్లేశ్వరుడు, చలమారెడ్డి, విశ్వనాథరావు, ప్రసాద రావు నగరూరీ ప్రసాద్, స్టాంపు వెండర్లు సుబ్బరాయుడు, రఫీ సుబ్బారావు, నవీదు, సన్నీ, సందీప్ , ప్రవీణ్ కుమార్, శ్రీహరి పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన కాంగ్రెస్ నాయకులు

## బీజేపీ వైఖరిపై మండిపాటు

**కూనవరం, జూలై 22: ప్రజా జ్యోతి** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద యువత చేపట్టిన ధర్నా సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు ఎంపీలను పోలీసులు అరెస్టు చేయడాన్ని కూనవరం మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీమంతుల వెంకటరమణ మాట్లాడుతూ, యువత అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం, టియర్ గ్యాస్ ప్రయోగించడం, లాఠీచార్జ్ చేయడం వంటి చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ధర్నాకు మద్దతుగా వెళ్లిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ ఎంపీలపై బలప్రయోగం చేసి అరెస్టు చేయడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు.యువత స్వరాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో ఇటువంటి చర్యలు చేపడుతున్నారని ఆరోపించిన



ఆయన, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీజేపీ కుల, రాజకీయ కుట్రలకు ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రాజు, నందికొండ శ్రీనివాసరావు, షేక్ అహ్మద్ బాషా, ఇస్మాయిల్, వేనుపల్లి రామారావు, బొత్తుల నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ సోందె రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలచట్ల కు నాబార్డ్ ఒక వరం లాంటిది






**ప్యాపిలి ప్రజాజ్యోతి జూలై 22: ప్యాపిలి మండలం** కలచాట్ల గ్రామ వాటర్షెడ్ నందు నాబార్డ్ జిల్లా ప్రభుత్వ అధికారి కేఆర్డి కార్తీక్, మరియు నాబార్డ్ ఆర్ ఓ ఆఫీస్ విజయవాడ నుండి టెక్నికల్ ఆఫీసర్ గిరీష్ కలచట్ల మరియు ఎస్ రంగాపురం వాటర్ షెడ్ ప్రాంతాలను గత మూడు రోజుల నుండి నాబార్డు నందు జరిగిన పనులను పరిశీలించి ఈ రోజు కలచట్ల మరియు రంగాపురం గ్రామం నందు ప్రజల తో సమావేశం ఏర్పాటు చేసుకుని వారికి ఏ రకమైనటు వంటి ఉపాధి కలిగినదో వారికి ఎంత ఆదాయం ఉన్నదో నాబార్డ్ వారు అడిగి తెలుసుకున్నారు ఇందులో నాబార్డ్ జిల్లా ప్రభుత్వ అధికారి కార్తీక్ మాట్లాడుతూ గ్రామం నందు రైతులు ఈరోజులో వర్షం లేని ప్రభావం ఉన్న మనం అందరూ ప్రకృతి వ్యవసాయంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు అదేవిధంగా వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆదాయ అభివృద్ధిగా నడుపుకోవాలని తెలియజేశారు దాంతో పాటుగా ఈ కార్యక్రమం కు సమస్త ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి ఇన్సురెన్స్ కంపెనీ డిస్టిక్ అధికారి వినయ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాకేష్ రంగపురం గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు మరియు కలచాట్ల కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొనడం జరిగినది.

## "పిల్లలు వర్ధిల్లాలి" పుస్తకం ఆవిష్కరణ

పిల్లల సమగ్ర వికాసానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి కృషి చేయాలి: జేవీవీ, యుటిఎఫ్



**కూనవరం, జూలై 22: ప్రజా జ్యోతి** కూనవరం మండల విద్యా వనరుల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ జనవిజ్ఞాన వేదిక (జేవీవీ), ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో "పిల్లలు వర్ధిల్లాలి" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేవీవీ పోలవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎ. నాగేశ్వరరావు మాట్లాడుతూ, నేటి తల్లిదండ్రులు పిల్లల విద్య, భవిష్యత్తు కోసం ఎంతో త్యాగం చేస్తున్నారని అన్నారు. అయితే పిల్లల విద్యాభారం మొత్తం ఉపాధ్యాయులపైనే మోపడం సరైన విధానం కాదన్నారు.విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయులు, సౌకర్యాలు మాత్రమే కాదని, బోధనా విధానం, విద్యార్థి–ఉపాధ్యాయుల అనుబంధం, మూల్యాంకన పద్ధతి, తల్లిదండ్రులు మరియు స్థానిక సంస్థల సహకారం వంటి అంశాలు సమన్వయంతో ఉన్నప్పుడే పిల్లల సమగ్ర వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## ప్రజాజ్యోతి పత్రిక లో కాలువలో ప్లేట్లు కడుగుతున్న శీర్షికకు స్పందించిన మండల విద్యాశాఖ అధికారి



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పంట కాలువలో తిన్న ప్లేట్లు చేతులు కడుగుతున్న విద్యార్థులు అనే శీర్షికతో పత్రికలో వచ్చిన వార్తకు స్పందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం సాపెవారిపల్లి పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి శ్రీ నామాల కృష్ణమోహన్ సందర్శించి అక్కడ జరిగిన సంఘటన పై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ను వివరణ అడిగి తెలుసుకుని వారికీ తగు చూచనలు చేశామని ప్రతిరోజు ఇద్దరూ ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజన సమయంలో పర్యవేక్షణ చేసి విద్యార్థులు ఎవ్వరిని కాలువ వద్దకు రాకుండా చూడవలసిన భాధ్యత ఉపాధ్యాయల దెనని తెలియజేసమని మీడియాకు తెలిపారు

# ఉప్పాగు ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన కొండారెడ్డి

### ఎమ్మెల్యే కుటుంబం చొరవతో యానాది కాలనీలో మౌలిక సదుపాయం

### కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ నాయకులు కావేటి మధు, సుబ్బారావు, రాముడు

**ప్రజా జ్యోతి న్యూస్** ప్రొద్దుటూరు పట్టణంలోని ఉప్పాగు యానాది కాలనీలో ఎన్నో రోజులుగా దారుణంగా దెబ్బతిన్న రహదారి కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడినప్పుడల్లా రోడ్డంతా బురదమయంగా మారి, వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది.ఈ సమస్యను స్థానికులు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుమారుడు కొండారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టించారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో వర్షపు నీరు నిల్వ ఉండకుండా సక్రమంగా వెళ్లిపోతుండటంతో కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యపై వెంటనే స్పందించి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టించిన కొండారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ




సందర్భంగా స్థానిక నాయకులు కావేటి మధు, సుబ్బారావు, రాముడు మాట్లాడుతూ ఉప్పాగు ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో సహకరించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుటుంబానికి, ముఖ్యంగా కొండారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఇలాగే సహకరించాలని వారు కోరారు.

## ఆర్ఎస్ రంగాపురం పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దాసరి సుధీర్ నంద కుమార్



**బేతంచర్ల: జూలై 22,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారిగా దాసరి సుధీర్ నంద కుమార్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకమైన, ప్రజాకేంద్రీకృత పరిపాలన అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని ఆయన తెలిపారు.

## రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్ట్ దారుణం

**శాంతియుత నిరసనపై లాఠీచార్జీని ఖండిస్తున్నాం**

**మోయ్యేటి నారాయణ**





**శంఖవరం జులై 22, ( ప్రజా జ్యోతి న్యూస్)** ఢిల్లీలో నిరుద్యోగం, ధరల పెరుగుదలపై శాంతియుతంగా నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ప్రత్తిపాడు మండల సెల్ అధ్యక్షులు మోయ్యేటి నారాయణ (నాని) తీవ్రంగా ఖండించారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని గర్వంగా చెప్పుకునే నా భారతదేశంలో ఇదేనా ప్రజాస్వామ్యం అని ఆయన ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై పార్లమెంట్ వైపు శాంతియుత ర్యాలీగా వెళు _న్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేకుండా నిరసన చేస్తున్నారని చెప్పి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ గార్లతో పాటు పలువురు నాయకులను అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో నిరసనకారులపై లాఠీచార్జ్ కూడా జరిగింది.తమ హక్కుల కోసం, న్యాయం కోసం గొంతెత్తిన యువతపై లాఠీలతో సమాధానం చెప్పడం ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదన్నారు. ప్రశ్నించే స్వరాన్ని అణచివేయడం, నిరసన తెలిపే హక్కును హింసతో అడ్డుకోవడం ఏ ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనం యువత దేశ భవిష్యత్తు. వారి మాట వినాల్సిన చోట, వారిపై బలప్రయోగం చేయడం బాధాకరంఅని మోయ్యేటి నారాయణ (నాని) ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యం అంటే ప్రజల గొంతును గౌరవించడం, వారి హక్కులను కాపాడటం. భయపెట్టడం కాదని స్పష్టం చేశారు.ప్రజల హక్కులు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, శాంతియుత నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. ఆ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వానిదే అని ఆయన డిమాండ్ చేశారు.

## పిల్లలను చదివించే ప్రతి "తల్లికి వందనం"డబ్బులు తల్లులఖాతాలో జమ..జనసేన నాయకురాలు జాఫరున్నిసా



**బనగానపల్లె :జులై=22 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు మంత్రివర్యులు నారా లోకేష్, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమంలో కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందని బనగానపల్లె జనసేన పార్టీ నాయకురాలు జాఫరున్నిసా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలో భాగంగా, వరసగా రెండో ఎడాది "తల్లికి వందనం" నేటి నుంచి ఈ నెల 24 వరకు తల్లుల ఖాతాల్లో నిధుల జమ, తల్లికి వందనం ద్వారా ఈ ఏడాది 67,47,190 మంది విద్యార్థులకు లబ్ధి,ఒక తల్లికి ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ పథకం వర్తింపు.తల్లికి వందనం కింద తల్లుల ఖాతాల్లో రూ.10,120,78 కోట్ల ఆర్థిక సాయం గత ఏడాది రూ. 10,091,కోట్లు జమ చేశారని గుర్తు చేశారు అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే అంగన్వాడి తల్లులకు కూడా తల్లికి వందనం వర్తింపుతో కూటమి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని మరో సారి రుజువు అయిందనీ ఈ సందర్భంగా వారు అన్నారు.

## రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ సాగు చేపట్టాలి

**వ్యవసాయ శాస్త్రవేత్త సీతారామ శర్మ**



**తిమ్మాపురం (కాకినాడ రూరల్), జూలై 22: (ప్రజా జ్యోతి)**రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ మరియు జీవ ఎరువులను ఉపయోగించడం ద్వారా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త సీతారామ శర్మ పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం రైతు సేవా కేంద్రంలో 'ఆత్మ' పథకం ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త సీతారామ శర్మ మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరీక్షల ఫలితాల ఆధారంగానే ఎరువులను వినియోగిస్తే అనవసరపు సాగు వ్యయాలు తగ్గడమే కాకుండా, నేల సారవంతం పెరుగుతుందని స్పష్టం చేశారు.

**ఈ శిక్షణలో భాగంగా రైతులకు కింది కీలక అంశాలపై శాస్త్రవేత్తలు, అధికారులు సమగ్ర అవగాహన కల్పించారు:**

**ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం:** రసాయనాలు లేని పంటల సాగు విధానాలు.

ఆధునిక సాంకేతికత ఆధునిక పరికరాలతో తక్కువ ఖర్చుతో పంటల సాగు.

**వాతావరణ మార్పులు:** ఎల్‌నినో ప్రభావం నుండి పంటలను రక్షించుకునే చర్యలు.

**జీవ రక్షణ:**

బయో ఫెర్టిలైజర్స్, బయో పెస్టిసైడ్స్ వినియోగం.

ప్రభుత్వ పథకాలు

ప్రధానమంత్రి పంటల బీమా పథకం ప్రాధాన్యత.

ఈ కార్యక్రమంలో కాకినాడ డివిజన్ వ్యవసాయ అధికారి కె. దుర్గాలక్ష్మి, వ్యవసాయ సహాయ సంచాలకులు, బయోలాజికల్ ల్యాబ్ వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి, అధికారులు పద్మ, శంకర బాబు, గ్రామ వ్యవసాయ అధికారి హసీనా సజ్జిన్, రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు పరిసర ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలి





**ఎమ్మెల్యే ఎంజీఆర్.**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం లో సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేసి ప్రతి అర్హత ఓటరుకు న్యాయం చేయాలి -- ఎమ్మెల్యే ఎంజీఆర్ మై టిడిపి యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలన్నింటినీ తప్పనిసరిగా నమోదు చేయాలి -- ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి -- ఎమ్మెల్యే ఎంజీఆర్ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది -- ఎమ్మెల్యే పాతపట్నం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ క్యాడర్ సమావేశంలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో బుధవారం నిర్వహించే క్యాడర్ సమావేశాలు పార్టీని మరింత బలోపేతం చేసే వేదికలుగా నిలవాలని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని స్థాయిల నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్, యూనిట్ కన్వీనర్లు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు చేరువ కావాలని సూచించారు.సర్ స్పెషల్ ఇంటెన్సివ్ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతతో నిర్వహించాలని, ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు అయ్యేలా, తప్పులు సరిదిద్దేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికీ చేరుకుని ఓటరు వివరాలను పరిశీలిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.అలాగే మై టిడిపి యాప్ ద్వారా పార్టీ నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం, సమావేశం, ప్రజా సమస్యలు, చేపట్టిన సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, డిజిటల్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించాలని కోరారు.కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశాల్లో చర్చించి, నియోజకవర్గ స్థాయిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరిస్తామని, ఉన్నత స్థాయి పరిష్కారం అవసరమైన అంశాలను సంబంధిత నాయకుల దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.చివరగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా సేవా కార్యక్రమాలను విస్తరించాలని ఎమ్మెల్యే ఎంజీఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికలు, ఐదు మండలాలకు చెందిన మండల నాయకులు, రాష్ట్రస్థాయి కమిటీ నాయకులు, జిల్లా స్థాయి కమిటీ నాయకులు, అనుబంధ సంబంధ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు మండలంలో దోసకాయ విత్తనాల నాణ్యత లోపంపై ఉద్యాన శాఖ సత్వర చర్యలు

**: బాధిత రైతులకు పూర్తి న్యాయం చేస్తామని అధికారుల హామీ**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలులో కొనుగోలు చేసిన దోసకాయ విత్తనాలు నాణ్యత లోపంతో ఉన్నాయని, దీనివల్ల పంట దిగుబడి దెబ్బతినే ప్రమాదం ఉందంటూ స్థానిక రైతులు చేసిన ఫిర్యాదుపై ఉద్యానవన శాఖ అధికారులు మెరుపు వేగంతో స్పందించారు. ఫిర్యాదు అందిన వెంటనే క్షేత్రస్థాయికి చేరుకుని పరిశీలన జరపడమే కాకుండా, ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. రైతు ప్రయోజనాలే పరమావధిగా ఈ వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

### సమస్య నేపథ్యం -- రైతుల ఆందోళన

గొల్లప్రోలు గ్రామానికి చెందిన ఐదుగురు రైతులు మొగలి వీరబాబు, జ్యోతుల వీరబాబు, మొగలి దొరబాబు, మాదేపల్లి చిట్టిబాబు, మొగలి లోవరాజులు మార్కెట్లో లభించే =చీమీ-1 రకానికి చెందిన దోసకాయ విత్తనాలను కొనుగోలు చేసి తమ పొలాల్లో సాగు చేశారు. అయితే, ఆ విత్తనాల నాణ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడాన్ని, మరియు ఎదుగుదలలో లోపాలను గమనించిన రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తాము ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని గ్రహించిన బాధిత రైతులు, ఈ సమస్యపై ఉద్యాన శాఖ అధికారులను ఆశ్రయించి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.రైతుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే ఉద్యాన శాఖ అప్రమత్తమైంది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా హార్టికల్చర్ ఆఫీసర్ వై. సోమరాజశేఖర్ మరియు వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణలు కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. బాధిత రైతుల పొలాలను స్వయంగా సందర్శించి, సాగవుతున్న దోస పంట స్థితిగతులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను కలిసి వారి సమస్యలను, పంటకు జరిగిన నష్టాన్ని పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు రైతులకు ధైర్యం చెబుతూ, విత్తన నాణ్యత లోపంపై సమగ్ర విచారణ జరిపించి రైతులకు ఖచ్చితంగా న్యాయం జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.క్షేత్రస్థాయిలో ప్రాథమిక పరిశీలన పూర్తి చేసిన అధికారులు, ఈ వ్యవహారంపై తక్షణమే ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పి. స్వాతి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడంతో పాటు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి సాంకేతిక విచారణకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులకు అధికారికంగా లేఖ రాశారు. పంట నష్టాన్ని, విత్తన లోపాలను శాస్త్రీయంగా అంచనా వేయడానికి విశ్వవిద్యాలయం నుంచి నిపుణులైన శాస్త్రవేత్తల బృందాన్ని పంపించాలని ఆ లేఖలో కోరారు. సంయుక్త కమిటీతో పారదర్శక విచారణకు ప్రణాళికఉద్యాన విశ్వవిద్యాలయం నుండి శాస్త్రవేత్తల బృందం వచ్చిన వెంటనే ఒక ఉన్నత స్థాయి సంయుక్త కమిటీని ఏర్పాటు చేయనున్నారు.ఈ కమిటీలో:ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ హార్టికల్చర్ ఆఫీసర్, వ్యవసాయ అధికారి సభ్యులుగా వ్యవహరిస్తారు.ఈ సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో బాధిత రైతుల పొలాల్లో సమగ్రమైన తనిఖీలు నిర్వహిస్తారు. ఈ తనిఖీ ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు గాను, బాధిత రైతులతో పాటు సంబంధిత విత్తన కంపెనీ ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయనున్నారు.

### శాస్త్రీయ పరిశీలన -- తదుపరి చర్యలు

ఈ సంయుక్త కమిటీ తనిఖీల సందర్భంగా కేవలం పైపైన కాకుండా, పూర్తి శాస్త్రీయ పద్ధతుల్లో పరిశోధనలు జరపనుంది. అందుకోసం:పొలంలోని ప్రస్తుత వాతావరణ మరియు నేల పరిస్థితులురైతుల వద్ద ఉన్న విత్తన నమూనాలు పంటకు కాసిన దోసకాయల నమూనాలు పంట దిగుబడి అంచనాలుసదరు రకానికి ఉండాల్సిన జన్యు/రక లక్షణాలను నిశితంగా పరిశీలిస్తారు.ఈ సాంకేతిక మరియు శాస్త్రీయ అంశాలన్నింటినీ క్రోడీకరిస్తూ కమిటీ ఒక తుది నివేదికను సిద్ధం చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా, విత్తన చట్టాల ప్రకారం తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

### రైతు సంక్షేమమే మా లక్ష్యం: హార్టికల్చర్ ఆఫీసర్

ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ వై. సోమరాజశేఖర్ మాట్లాడుతూ, "రైతుల ప్రయోజనాలను కాపాడటమే ఉద్యాన శాఖ యొక్క ప్రధాన ఆశయం మరియు బాధ్యత. నాణ్యత లేని విత్తనాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు అన్ని స్థాయిల్లోనూ చర్యలను వేగవంతం చేశాం. శాస్త్రవేత్తల నివేదిక రాగానే చట్టపరంగా ముందుకు వెళ్తాం" అని స్పష్టం చేశారు. అధికారుల సత్వర స్పందన పట్ల మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు వరం"తల్లికి వందనం"



**...జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కోటిరెడ్డి**

**చెన్నూరు..** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, కుటుంబంలోని అర్హులైన ప్రతి విద్యార్థికి "తల్లికి వందనం" పథకం ద్వారా లబ్ధి అందించడం అభినందనీయం అని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గాజులపల్లి రామకోటి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి మంత్రి శ్రీ నారా లోకేష్ కృషి ప్రశంసనీయం. అలాగే అధికార బృందంలో విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కోన శశిధర్ టీం కూడా విద్యారంగం అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అలాగే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అలాగే కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న నియోజకవర్గ శాసనసభ్య పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గారికి తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి గారికి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లె పంచాయితీ టీడీపీ అధ్యక్షులు కేసు వెంకటసుబ్బారెడ్డి, చిన్న మాస్ పల్లె నీటి సంఘం చైర్మన్ ఆవుల శంకర్ రెడ్డి, తుమ్మల మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటలైజేషన్ ప్రక్రియను 100% పూర్తి చేయాలి




**శ్రీ నీలమయ్య**

**చెన్నూరు..** సర్ డిజిటల్ డిజిటలైజేషన్ ప్రక్రియను 100% పూర్తి చేయాలని బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ నీలమయ్య పేర్కొన్నారు. ఆయన అధ్యక్షతన డిజిటలైజేషన్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ప్రతి దీూా వద్ద ఉన్న రిజిస్టర్లు, సంబంధిత రికార్డులు, ఇతర ఎన్నికల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దీూా తమ పరిధిలోని రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, డిజిటలైజేషన్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ప్రతి నమోదును వెంటనే పూర్తి చేసి, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పని చేయాలని అందరు సూపర్వైజర్లు మరియు దీూాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులకు, దీూాతో వ్యక్తిగతంగా చర్చించి, అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ డిజిటలైజేషన్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో తాసిల్దార్ విజయ కుమారి, ఎంపీడీవో బి. కిరణ్ మోహన్ రావు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎన్నికల సూపర్వైజర్లు మరియు మండలంలోని లందరు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు మున్సిపాలిటీలో పునరుద్ధరించిన పారిశుధ్య ఆటోలు ప్రారంభం



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణ పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు గొల్లప్రోలు పురపాలక సంఘం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గత కొంతకాలంగా మరమ్మతులకు గురై పక్కన పడేసిన మూడు పారిశుధ్య ఆటోలకు మున్సిపల్ నిధులతో విజయవంతంగా రిపేర్లు చేయించారు. ఈ వాహనాలను బుధవారం నుండి తిరిగి ప్రజల అందుబాటులోకి, నిత్య అవసరాల వినియోగంలోకి తీసుకువచ్చారు

**పట్టణ పరిశుభ్రతకే ప్రాధాన్యం**

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా చెత్త సేకరణ, రవాణా ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఈ వాహనాలను పునరుద్ధరించినట్లు తెలిపారు. ప్రజలు కూడా పారిశుధ్య సిబ్బందికి సహకరించి, పట్టణాన్ని స్వచ్ఛ గొల్లప్రోలు గా తీర్చిదిద్దాలని కోరారు. ఈ వాహనాల పునరుద్ధరణ, ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో :పి. శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్,వీఎ. అహ్మద్ ఆలీషా అసిస్టెంట్ ఇంజనీర్ ,జే.ఎన్.సి.హెచ్. నీలిమ దీప్తి,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ,పారిశుధ్య విభాగం పర్యవేక్షకులు, పురపాలక సంఘ పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

# యువత సన్మార్గంలో నడవాలి

## క్రీడలు, ఉద్యోగ సాధనే లక్ష్యం కావాలి సిఐ శ్రీనివాస్

## గొల్లప్రోలు రంగప్పచెరువు వద్ద పిఠాపురం సీఐ ఆధ్వర్యంలో యువతకు అవగాహన సదస్సు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు, జూలై 22: (ప్రజా జ్యోతి)** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, సన్మార్గంలో నడిచినప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం గొల్లప్రోలు రంగప్పచెరువు వద్ద స్థానిక యువతతో ఆయన ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యువత ఎదుర్కొంటున్న సవాళువారి భవిష్యత్తు ప్రణాళికలపై సీఐ సుదీర్ఘంగా చర్చించారు.

**క్రీడల వైపు అడుగులు వేయాలి:**

సదస్సులో సీఐ. శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి యువత సెల్ ఫోన్ వ్యసనాలకు, చెడు తిరుగుళ్లకు బానిసలై తమ విలువైన జీవితాలను పాడుచేసుకోవద్దని హితవు పలికారు. శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకోవాలని, క్రీడల వైపు అడుగులు వేసే యువతకు పోలీస్ శాఖ తరపున పూర్తి ప్రోత్సాహం అందిస్తామని ఆయన ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను సీఐ ప్రత్యేకంగా అభినందించారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగ యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఉద్యోగ సాధనలో ఎలాంటి గైడెన్స్ కావాలన్నా, ఇతరత్రా సహాయ సహకారాలు అవసరమైనా తమను సంప్రదించవచ్చని తెలియజేశారు. యువత క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడి, తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు ఎస్సై . నౌడ్ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది, రంగప్పచెరువు ప్రాంతానికి చెందిన పెద్ద సంఖ్యలో యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజలకు కార్యకర్తలకు జనసేన పార్టీసేవలు మరింత శులభతరం చేసేందుకు!

**నిత్యం అందుబాటులో!..**

**జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**



**వి.ఆర్.పురం, జులై 22 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రజలకు, కార్యకర్తలకు, జనసేన పార్టీ, సేవలు మరింత అందుబాటులో తెచ్చేందుకు జనసేనపార్టీ కార్యాలయాన్ని ప్రజలకోసం నిత్యకార్య కలాపాలకు వేదికగా,నిర్మించేందుకు నడుం బిగించామని జనసేన పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు,వీర మహిళ, ములకాల సాయికృష్ణ, బాగుల అంజన్ రావు,బాగుల ప్రమీల రాణి,స్పష్టం చేశారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, అభిమానులు, జనసేన పార్టీ, కార్యకర్తలు పర్యవేక్షణలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, పుట్టినరోజు, సెప్టెంబర్2 తారీకు నాటికి కార్యాలయ నిర్మాణం పూర్తిచేసి,రాష్ట్రపర్యాటక శాఖ, సినీ పోటోగ్రాఫి,మంత్రి కందుల దుర్గేష్,తో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని వివరించారు.ఎవరికి ఏకష్టం వచ్చినా జనసేన పార్టీ, జన సైనికులు అండగా నిలుస్తారని వివరించారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు మరింత చేరువగా సేవ చేయాలనే సంకల్పంతో ఈ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారంచుట్టామని పేర్కొన్నారు.జనసేనపార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, పార్టీ కార్యకలాపాలను పార్టీ సమావేశాలు, ఎన్నికల ప్రణాళికలు, మరియు వ్యూహాలను రూపొందించడానికి, అనువుగా ఈ కార్యాలయం సేవలందిస్తుందని తెలిపారు.సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండటానికి వారి సమస్యలను చెప్పుకోవడానికి నాయకులను కలవడానికి ఒకనిర్దిష్టమైన చిరునామాగా కార్యాలయం ఉంటుందని, వివరించారు.సూధుర ప్రాంతాలకార్యకర్తలకు ఏజెన్సీ ప్రజలకు,షెల్టర్ గా ఉపయోగ పడుతుందని, వారు చెప్పారు.ఇది జనసేనపార్టీకి కొత్త వైభవం తీసుకురానుందని, మండలంలో కార్యాలయ నిర్మాణం శుభ పరిణామమని, వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల,నాయకులు కెచ్చల పోసిరెడ్డి,యూత్ ప్రెసిడెంట్ పెదపెట్ల పవన్ కళ్యాణ్,గూటాల సమ్మరాజు,మండల సహాయ కార్యదర్శులు మాచర్ల వేణుబాబు, ముంజపు శ్రీరామ్, సీనియర్ నాయకులు మాదిరెడ్డి బోసు




తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరులేదు!.. వీధిలైట్లులేవు!..

**సున్నంవారిగూడెంలో 3-ఫేస్ విద్యుత్ సౌకర్యంలేకమంచినీళ్లకు తీవ్ర ఇబ్బందులు!..**

**రాత్రివేళల్లో విషపురుగుల భయంతో భయం భయంగా ప్రజలు!..**

**అధికారులు స్పందించాలి!.. లేకుంటే ఆందోళనలు తప్పవు!..**

**సి.పి.ఎం.పార్టీ జిల్లా నాయకులు సున్నం రాజులు!..**

**వి.ఆర్.పురం,జూలై22(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మండలంలోని,సున్నంవారిగూడెం గ్రామంలో కనీస మౌలిక వసతులులేక గ్రామస్తులు,ప్రజలు,తీవ్ర అవస్థలుపడుతున్నారు.గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా లేకపోవడంతో త్రాగునీటిపథకాలు పనిచేయక కనీసం త్రాగడానికి నీళ్లుకూడా దొరకని పరిస్థితి నెలకొందని స్థానికులు తీవ్రఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రివేళల్లో ఎటువైపు నుంచి ఏవిషపురుగు వస్తుందోనని భయాందోళనల మధ్య కాలం వెళ్లదీస్తున్నామని వాపోతున్నారు.? ఈ సందర్భంగా తమసమస్యలను సి.పి.ఎం, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సున్నంరాజులు, దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు.? సమస్యలపై సున్నంరాజులు మాట్లాడుతూ, గ్రామస్తులు మంచినీరు లేక, వీధిలైట్లులేక నానా ఇబ్బందులు పడుతుంటే సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని, ఆయన తీవ్రంగా మండిపడ్డారు. చీకటి కారణంవల్ల రహదారుల పై వెళ్లే బాటసారులకు, గ్రామస్తులకు విషసర్పాలు,పురుగుల



నుండి ప్రాణాపాయ ప్రమాదంపొంచి ఉందన్నారు.? పంచాయతీ విద్యుత్ శాఖ అధికారులు తక్షణమేస్పందించి, సున్నంవారిగూడెం గ్రామానికి 3-ఫేస్ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి, వీధిలైట్లను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యలను పరిష్కరించక పోతే గ్రామప్రజలను కూడగట్టి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పీఎండిఎస్ తో భూమి సారవంతం..

## కౌతాళం వ్యవసాయ అధికారి శేషాద్రి



**కౌతాళం,జులై 22 ప్రజా జ్యోతి** పీఎండిఎస్ విత్తనాలను పొలాల్లో వెదజల్లడం వలన భూమి సారవంతంగా తయారవుతుందని వ్యవసాయ అధికారి శేషాద్రి అన్నారు. బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గుడికంబాలి గ్రామంలో నాగార్జున రెడ్డి అనే రైతు పొలంలో రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శేషాద్రి, మాట్లాడుతూ పిఎండిఎస్ వేయడం వల్ల రైతుకు లాభాలు వుంటాయన్నారు. రైతులకు ఘనజీవామృతం తయారు చేయు విధానం గురించి తెలియజేశారు. పిఎండిఎస్ విత్తనాలను తొలి వర్షపు చినుకులు కురువకముందే విత్తనాలను పొలాల్లో వేయాలన్నారు. దీనివల్ల సాగు చేసే ప్రధాన పంటలకు సూక్ష్మజీవులు పోషకాలు సంపూర్ణంగా అందుతాయన్నారు. దీంతో మొక్కలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా చీడపురుగులు, తెగలు నుంచి తట్టుకునే సామర్థ్యం మొక్కలకు పెరుగుతుందన్నారు.అలాగే వాతావరణ వైపరీత్యాలను తట్టుకుంటుందన్నారు.పిఎండిఎస్ వేసిన పొలంలో సేంద్రీయ కర్బన శాతం,నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు. కలుపులు సైతం తక్కువ పడతాయని పేర్కొన్నారు.నేలలో సూక్ష్మజీవులు పెరిగి,పోషకాల లభ్యత మెరుగవడంతో మొక్కలు ఒత్తిడిని తట్టుకుంటాయన్నారు.ప్రతి ఒక రైతు తొలి వర్షపు చినుకులు కురువకముందునే పీఎండిఎస్ ద్వారా తమ పొలాల్లో విత్తనాలను వెదజల్లుకోవాలన్నారు.ఈ విధంగా రైతులు తమ ప్రధాన పంటలను సాగు చేసుకోవడం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ జబీబుల్లా, ఎన్ఎఫ్ఐ,మౌనక, ఎఫ్ఎమ్టిలు ఉలిగేష్,శంకర్, విఏలు, ఐసిఆర్పిలు, టిఐసిఆర్పి లు పాల్గొన్నారు.

# పొల్లూరులో అంతర్జాతీయ ధ్యాన శిబిరం

## చిన్ననాటి జ్ఞాపకాలతో స్వగ్రామానికి చేరుకున్న దుబాయ్ ప్రవాసి శశికిరణ్



**మోతుగూడెం జులై 22 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా, మోతుగూడెం మండలం పరిధిలోని పొల్లూరు గ్రామంలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఆధ్యాత్మిక వాతావరణంలో మెడిటేషన్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. దుబాయ్‌కు చెందిన ఆధ్యాత్మిక గురువు ప్రభు దీక్షిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధ్యాన శిబిరానికి వివిధ దేశాల నుంచి వచ్చిన సభ్యులు పాల్గొన్నారు.ప్రస్తుతం దుబాయ్‌లో నివసిస్తున్న శశికిరణ్, 1985లో మోతుగూడెం పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, తాను పెరిగిన ప్రాంతంలోనే ఈ ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించి పొల్లూరు గ్రామాన్ని వేదికగా ఎంచుకున్నారు.శశికిరణ్ తండ్రి జి. జనార్దన్ రావు ఏపీ జెన్కో గ్యారేజ్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)గా విధులు నిర్వహించిన రోజుల జ్ఞాపకాలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమానికి శశికిరణ్ కుటుంబ సభ్యులతో పాటు ఆయన అక్క, బావ, అలాగే వివిధ దేశాల నుంచి వచ్చిన స్నేహితులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ఏపీ జెన్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ చిన్నకామేశ్వరరావు, డీఈటీ వరప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు, దేవస్థాన కమిటీ సభ్యులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక వికాసం సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు

# తల్లికి వందనం నిధులకు బ్యాంకుల బ్రేక్..!

**రుణాల పేరుతో తల్లుల ఖాతాలను హోల్డ్ చేస్తున్నారని ఆరోపణలు**

**ప్రభుత్వ పథకానికి ఆటంకంగా బ్యాంకుల తీరు అంటూ మహిళల ఆవేదన**

**వెంటనే ఖాతాలపై హోల్డ్ ఎత్తివేయాలని విజ్ఞప్తి**






**ఎటపాక, జూలై 22 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని కొన్ని బ్యాంకుల అధికారుల తీరుపై మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం కింద బుధవారం లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసినప్పటికీ, కొంతమంది మహిళల బ్యాంకు ఖాతాలను హోల్డ్‌లో ఉంచడంతో ఆ నిధులను వినియోగించు కోలేకపోతున్నామని వారు వాపోతున్నారు. పిల్లల చదువుల కోసం ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశించిన సమయంలో, బ్యాంకు ఖాతాలు నిలిపివేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. రుణాల పేరుతో ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఖాతాలను హోల్డ్ చేయడం సరైన విధానం కాదని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో బ్యాంకుల తీరు ప్రజల్లో ప్రభుత్వంపై అపోహలు కలిగించేలా ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. తల్లికి వందనం పథకం ద్వారా వచ్చిన నిధులను నిలిపివేయకుండా, సంబంధిత సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై ఉన్నత స్థాయి బ్యాంకు అధికారులు, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి ఖాతాలపై ఉన్న హోల్డ్‌ను తొలగించి లబ్ధిదారులు తమ నిధులను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని మహిళలు విజ్ఞప్తి చేశారు.

## రహదారికి ఇరువైపులా ఇటుకల బట్టీలు

బూడిద దుమ్ము కళ్ళలో పడి ప్రమాదాలు

నిబంధనల మేరకే ఇటుకల బట్టీలు ఏర్పాటు చేయాలి

ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు




చెన్నూరు... నిబంధనలకు విరుద్ధంగా ట్రంకు రోడ్డులో ఇటికల బట్టి ఏర్పాటు చేయడం మంచిది కాదని ప్రమాదాలు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల అభివృద్ధి అధికారి కిరణ్ మోహన్రావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక నేతలతో పోలీసు సిబ్బందితో కలిసి ఇటుకలు బట్టీలను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా ఇటుకల బట్టీల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. నిబంధనల ప్రకారం రహదారికి కనీసం 550 మీటర్ల దూరంలో మాత్రమే ఇటుకల బట్టీలను ఏర్పాటు చేసి కాల్చేందుకు అనుమతి ఉన్నప్పటికీ, కొందరు రహదారికి ఆనుకుని ఇటుకల బట్టీలు ఏర్పాటు చేయడం వల్ల దట్టమైన పొగ, దుమ్ము కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి, ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత యజమానులకు వెంటనే నిబంధనలు పాటిస్తూ రహదారికి 550 మీటర్ల దూరంలోనే ఇటుకల బట్టీలను ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజారోగ్యానికి భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఐ శ్రీ సుభాష్ చంద్రబోస్, గ్రామ పెద్దలు విజయభాస్కర్ రెడ్డి, శివరామిరెడ్డి, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు మరియు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## బాలయ్య బాబు త్వరగా కోలుకోవాలని అరుణాచలంలో ప్రత్యేక పూజలు

**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: జూలై 22:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఇటీవల కాకినాడలో సినిమా షూటింగ్ సందర్భంగా జరిగిన స్వల్ప ప్రమాదం లో ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కాళ్లకు గాయం కావడం జరిగింది విషయం తెలుసుకున్న కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ రాష్ట్ర అంగన్వాడి ప్రధాన కార్యదర్శి వెంకట లక్ష్మి అరుణాచలం కి వెళ్లి ఆ పరమ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కు లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులతో ఆ పరమశివుని ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని ప్రజాసేవలో సినీ రంగంలో అలాగే బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్గా మరింత ఉత్సాహంతో సేవలు కొన సాగించాలని ఆ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు



## స్మార్ట్ కిచెన్‌లో ఆహార నాణ్యత, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

-- జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్, ఐ.ఏ.ఎస్.




చెన్నూరు మండలంలోని కొండపేట స్మార్ట్ కిచెన్ను జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్, ఐ.ఏ.ఎస్. వారు సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. కిచెన్‌లోని వంటశాల, ముడి సరుకుల నిల్వ, కూరగాయల శుభ్రపరిచే విభాగం, ఆహార తయారీ విధానం, ప్యాకింగ్, రవాణా తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్మార్ట్ కిచెన్ అనేది ్రావీ ్రాూూనాూచీ (మధ్యాహ్న భోజన పథకం) కింద విద్యార్థులకు నాణ్యమైన, వేడి వేడి మరియు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన కేంద్రీకృత వంటశాల అని తెలిపారు. ఒకే కేంద్రంలో పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి సమీప పాఠశాలలకు నిర్ణీత సమయానికి సరఫరా చేయడం దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆహార నాణ్యత, పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత, వంట ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, =ా నీటి వినియోగం, ఆవిరి ద్వారా వంట, పరిశుభ్రమైన ప్యాకింగ్, నాణ్యత పరీక్షలు మరియు జజుఎ పర్యవేక్షణ వంటి అంశాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. చెన్నూరు మండలంలోని 41 పాఠశాలలకు చెందిన సుమారు 2,040 మంది విద్యార్థులకు స్మార్ట్ కిచెన్ ట్రయల్ రన్లో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని విజయవంతంగా తయారు చేసి సరఫరా చేయడం జరిగిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించబడిన తీరును కలెక్టర్ అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో నాణ్యత, పరిశుభ్రత మరియు సమయపాలనను కొనసాగించాలని సూచించారు. స్మార్ట్ కిచెన్ ద్వారా విద్యార్థులకు ప్రతిరోజూ ఒకే నాణ్యతతో కూడిన పోషకాహారం అందించడంతో పాటు ఆహార వృథాను తగ్గించడం, సమయపాలన పాటించడం మరియు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ కిచెన్ నోడల్ ఆఫీసర్ శ్రీ విజయకుమార్, డిప్యూటీ ఈఈ శ్రీ లక్ష్మీ నరసింహులు, తహసీల్దార్ శ్రీ విజయ్ కుమారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ బి. కిరణ్ మోహన్ రావు, ఎంఈఓ--1, ఎంఈఓ--2 శ్రీమతి సునీత, ఏఈ శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి,(వెలుగు) శ్రీ వెంకటేష్, స్మార్ట్ కిచెన్ చెఫ్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఓ, చెన్నూరు

# ఏజెన్సీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పర్యటన!

నరకప్రాయంగా ప్రయాణాలు!..పగటికలగా మారిన రవాణా!..

పోడు భూములకు హక్కులేవి?..ఆర్ ఆర్ ప్యాకేజీలో ఘోర మోసం?..

రామవరం పంచాయతీలో అధికారుల పక్షపాతం!..

పోలవరం నిర్వాసితులకు తీరనిఅన్యాయం!..

హామీలునెరవేర్చకపోతే ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటాం!..

సి.పి.ఎం,పార్టీ!..



**వి.ఆర్.పురం,జూలై22(ప్రజాజ్యోతి ప్రతినిధి)**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా,గిరిజనులు, పోలవరం నిర్వాసితుల రాతమారలేదు. మారు మూల గిరిజన గ్రామాల పట్ల ప్రభుత్వం, అధికారులు చూపిస్తున్న ఘోర వైఖరిపై సి.పి.ఎం, పార్టీ, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నెల 24 తారీకున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా పర్యటనకు వస్తున్న వేళ, ప్రభుత్వం చేసిన నమ్మక ద్రోహాన్ని ఎండ గడుతూ, సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకుడు సోయం చిన్నబాబు, తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.మండలంలోని రేఖపల్లి, లోని సి.పి.ఎం,పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిరంతరం సమస్యల వలయంలో నలిగిపోతున్న నిర్వాసితుల కష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, ఆరోపించారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాక సందర్భంగా గిరిజనులు, నిర్వాసితులు నిల దీసేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు.? మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేక ప్రజలు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యంతో రవాణా వ్యవస్థ పూర్తిగా పడకేసిందన్నారు. పెద్దమండ పల్లి నుండి నర్సింగ్ పేట,?టేకులూర్ నుండి తిమ్మిరి గూడెం,? వీరపాపన్న కుంట నుండి ములకనపల్లి,? పెద్ద మట్టపల్లి నుండి బూరుగువాడ,కారం గూడెం మెయిన్ రోడ్డు నుండి కోడేరు,వరకు తక్షణమే ప్రధాన రహదారులకు బి.టి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.తరతరాలుగా భూమిని నమ్ముకుని సాగుచేసుకుంటున్న గిరిజనులకు సాగుపోడు భూముల పట్టాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి గిరిజనులందరికీ తక్షణమే భూ హక్కు పత్రాలు అందజేయాలని అన్నారు.పోలవరం ప్రాజెక్టు ఫస్ట్ కాంటూర్ (41.15 మీటర్ల) పరిధిలో బి-ఫారం పోడు భూములు కోల్పోతున్న నిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని. నిబంధనల ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడికి పూర్తిస్థాయి ఆర్ ఆర్ ప్యాకేజీ వర్తిం పజేయాలని కోరారు.అధికారుల బాధ్యతా రాహిత్యానికి ప్రజలు బలైపోతున్నారని మండిపడ్డారు. రామవరం పంచాయతీలో 174 కుటుంబాలకు మాత్రమే ఇంటి వాల్యుయేషన్ ఇచ్చి,సర్వేలో పేరు లేదనే సాకుతో మిగిలిన 104 కుటుంబాలకు తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆ104 కుటుంబాలకు కూడా వాల్యుయేషన్ సొమ్ము జమచేయాలని సూచించారు.? మండలంలోని పాత 41.15 కాంటూరు పరిధిలోని 20 గ్రామాల పున రవాస కాలనీ ఇచ్చినటు వంటి కాలనీలో ఇంకా వరకు గృహాలు పూర్తి కాలేదని, రోడ్లు డ్రైనేజీలు, విద్యుత్, స్కూల్లు పూర్తి కాలేదని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, చెప్పారు. మండలంలోని మేజార్టీ కింద 14 విలీన ముంపు గ్రామాల ప్రజలకు గృహ నిర్మాణాలకోసం సరైన స్థలాన్ని కేటాయించడంలో యంత్రాంగం దారుణంగా విఫలమైందన్నారు. అధికారులు తమ కిష్టమొచ్చిన చోట కాకుండా, నిర్వాసితులు కోరుకున్న సురక్షితమైన ప్రాంతంలోనే స్థలాలు ఇచ్చి గృహనిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈనెల 24న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజనుల,నిర్వాసితుల సమస్యల పై వేదికపై నుంచే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా మాటలతో మభ్య పెట్టి, హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే ముఖ్యమంత్రి, పర్యటన వేళ 'నిరసన సెగ' తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్తి బాబు,వడ్లది రమేష్, సీనియర్ నాయకులు కుంజ. నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించండి





మండల వ్యవసాయ శాఖ అధికారి

వ్యవసాయ పద్ధతులను

తెలియజేస్తున్న ఏవో రంగ నేతాజీ

**చాగలమర్రి , జూలై 22 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** అధిక రసాయనిక పద్ధతులను తగ్గించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పాటు నవీన పద్ధతులను పాటిస్తే నేలతోపాటు, రైతులకు ఆరోగ్యకరంగాను మంచి దిగుబడులను సాధించే అవకాశం ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ బుధవారం రైతులకు తెలియజేశారు. మండలంలోని మల్లె వేముల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన ఇప్పటివరకు 106.8 మి. మీ సాధారణ వర్షపాతం కు గాను కేవలం21.6 మి. మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందన్నారు. వర్ష బావ పరిస్థితుల నేపథ్యంలో రైతులందరూ తప్పనిసరిగా ఆరుతడి పంటలను సాగు చేయాలన్నారు. అలాగే పంట బీమా చేసుకోవాలన్నారు. పంటలకు బెట్ట పరిస్థితి ఉన్నట్లయితే 19-19-19 లేదా 2% డి ఏ పి , లేదా 13-0-45 తో పది పదైదురోజుల పిచికారి చేసుకోవడం వలన పంట బెట్ట తట్టుకుంటుందన్నారు. వీలైనంతవరకు ప్రకృతి సిద్ధమైన వ్యవసాయ పద్ధతులను పాటిస్తే నేల ఆరోగ్యం కాపాడటమే కాకుండా రైతులకు తక్కువ పెట్టుబడి తో మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాన్ని అందరూ వినియోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కుంటనహాలు పాఠశాలకు వాటర్ క్యాన్ లు పంపిణీ చేసిన ఆర్డిటి సంస్థ

**కౌతాళం,జూలై 22 ప్రజా జ్యోతి** కుంటనహాల్ గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, పాఠశాల విద్యార్థులకు ఆర్డిటీ వారు మధ్యాహ్న భోజన పథకం కోసం నీటి డబ్బా వాటర్ క్యాన్ అందించారు. మొన్న బదినేహాల గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు అయినటువంటి బి. లక్ష్మిరెడ్డి పాఠశాలకు ప్లేట్లు పంపిణీ చేశారు. లక్ష్మిరెడ్డి స్ఫూర్తితో బుధువారం రోజున కూడా ఆర్డిటి సంస్థ వారు వాటర్ క్యాన్లు అందించారు. ఈ మహత్తర సేవకు విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఎం మరిసిద్దయ్య మరియు ఉపాధ్యాయులు లక్ష్మీ రెడ్డికి,ఆర్డీటీ కార్యదర్శికి ప్రసాద్ కి ధన్యవాదాలు తెలిపారు.



# మంగళగిరిలో పిఠాపురం నియోజకవర్గ జనసేన ప్రత్యేక సమీక్షా సమావేశం

**మంగళగిరి: (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గ ప్రత్యేక ఫీడ్‌బ్యాక్, రివ్యూ మీటింగ్ నిర్వహించారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాలూరి ఆధ్వర్యంలో ఈ కీలక సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వారిలో పిఠాపురం టౌన్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వరలక్ష్మి, పిఠాపురం మండలం ఇంచార్జ్ వెన్నా జగదీశ్, గొల్లప్రోలు మండలం ఇంచార్జ్ జ్యోతుల శ్రీనివాస్, గొల్లప్రోలు టౌన్ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు, యు.కొత్తపల్లి మండలం ఇంచార్జ్ రావు అక్షయ తదితరులు హాజరయ్యారు.

**సమస్యలపై సమగ్ర సమీక్ష:**

ఈ సమావేశంలో పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని స్థానిక సమస్యలు, తాజా రాజకీయ పరిణామాలపై నాయకులు సమగ్రంగా చర్చించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, వార్డుల్లో ఎదురవుతున్న ప్రజా సమస్యలను ఆయా మండలాల ఇంచార్జులు ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాలూరి దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల ఆలసత్వాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు.






**త్వరలోనే నియోజకవర్గ ఇంచార్జ్ నియామకం**

ఈ సందర్భంగా జనసేన ప్రధాన కార్యదర్శి రామ్ తాలూరి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అలాగే పిఠాపురం నియోజకవర్గానికి త్వరలోనే పూర్తిస్థాయి ఇంచార్జ్ నియామకం కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టమైన సూచన చేశారు. నాయకులందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## తల్లికి వందనం ప్రతి విద్యార్థికి ఒక వరం. కాట్రేనికోన తెలుగుదేశం పార్టీ యస్ సీ సెల్ అధ్యక్షులు బడుగు పుల్లారావు



కాట్రేనికోన ప్రజాజ్యోతి డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం ఎందరో పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని కాట్రేనికోన మండల టీడీపీ ఎస్ సి సెల్ అధ్యక్షుడు బడుగు పుల్లారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క విద్యార్థి, విద్యార్థిని చదువుకు దూరం కాకూడదని ఉద్దేశ్యం తోనే కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పరిజ్ఞానంతో విద్యాశాఖను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్తున్నారన్నారు,పిల్లలను బడికి పంపే ప్రతి తల్లి ఖాతాలో ఏడాదికి రూ 15 వేల రూపాయలు జమ చేయడం ద్వారా కుటుంబాలపై చదువుల భారం తగ్గుతుందన్నారు.ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమంది పిల్లలకు ఒక్కక్కరికి 15 వేల రూపాయలు చొప్పున వారి తల్లి ఖాతాలో నగదు జమ అవుతుందన్నారు. డబ్బులు లేక మధ్యలోనే చదువు ఆపేసే పరిస్థితి ఇకపై ఉండదన్నారు,ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బోలోపేతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు,అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని,తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆయన కోరారు.

## తల్లికి వందనంతో విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

- ప్రతీ తల్లికి రూ 15 వేలు ఆర్థిక సహాయం
- ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు
- విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించేలా తల్లికి వందనం పథకం
- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం విద్యార్థుల భవిష్యత్ కు భరోసాగా నిలుస్తోందని ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 63వ డివిజన్ రాజీవ్ నగర్‌లో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం సందర్భంగా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం పట్ల ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, కుటుంబాల ఆర్థిక భరోసాకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో కుటుంబానికి ఒక విద్యార్థికే పరిమితమైన ఈ పథకాన్ని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఒక కుటుంబంలో ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న ప్రతీ అరులైన విద్యార్థులకు రూ. 13 వేల చొప్పున తల్లి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. పేద ,మధ్య తరగతి కుటుంబాల పిల్లలు ఆర్థిక ఇబ్బందులు కారణంగా చదువుకు దూరంగా ఉండకుండా చేసేందుకు తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ తల్లికి వందనం కుటుంబం ద్వారా ప్రతీ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పి స్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్ బంగారు బాట పట్టేందుకు తల్లిదండ్రులపై విద్యా భారం తగ్గించేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు అత్యాధునిక వసతులతో కూడిన తరగతి గదులు ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సంక్షేమం అభివృద్ధి అనే రెండు లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి పత్రిక లో కాలువలో ప్లేట్లు కడుగుతున్న శీర్షికకు స్పందించిన మండల విద్యాశాఖ అధికారి




**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పంట కాలువలో తిన్న ప్లేట్లు చేతులు కడుగుతున్న విద్యార్థులు అనే శీర్షికతో పత్రికలో వచ్చిన వార్తకు స్పందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం,గ్రామా సాపెవారిపల్లి పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి శ్రీ నామాల కృష్ణమోహన్ సందర్శించి అక్కడ జరిగిన సంఘటన పై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ను వివరణ అడిగి తెలుసుకుని వారికీ తగు చూచనలు చేశామని ప్రతిరోజు ఇద్దరూ ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజన సమయంలో పర్యవేక్షణ చేసి విద్యార్థులు ఎవ్వరిని కాలువ వద్దకు రాకుండా చూడవలసిన భాద్యత ఉపాధ్యాయల దెనని తెలియజేసమని మీడియాకు తెలిపారు

## గడచిన నాలుగు నెలల్లో!.. అత్యధిక పనిధినాలు కల్పించి చరిత్ర సృష్టించాం!..

**జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**

**వి.ఆర్.పురం,జులై22(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వర్షాభావ పరిస్థితులు అనుకూలించక రాష్ట్రంలో పనులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఉపాధి హామీ పథకం పగడ్బందీగా అమలుచేసి పేదలకు అండగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, నిలిచారని జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ, స్పష్టంచేశారు. బుధవారం జనసేనపార్టీ కార్యాలయం నిర్మాణం సందర్భంగా, ఆయన ప్రజాజ్యోతి ప్రతినిదితో మాట్లాడుతూ, రాష్ట్రంలో గడచిన నాలుగు మాసాల్లో ఉపాధి హామీ అత్యధిక పని ధినాలు కల్పించామని, తెలిపారు.ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, అద్భుతమైన నిర్ణయాలతో గ్రామీణ ప్రాంతాల్లో అద్భుతంగా రహదారి నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకం పేదలకు వరంగా మారిందని,ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.నెంబర్1 స్థానంలో ఉందని చెప్పారు.ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆశయసాధన కోసం యువత కలిసి రావాలని పిలుపునిచ్చారు. మండలంలో జనసేనపార్టీని పటిష్టపరిచేందుకు అవసరమైన అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బలోపేతం దిశగా అడుగులు వేస్తామని పేర్కొన్నారు.జనం కోసం ప్రజల్లోంచి ఏర్పాటైన పార్టీ జనసేన పార్టీని,పార్టీకోసం కలిసి పనిచేద్దాంమని,పిలుపునిచ్చారు.




## ఆఫీస్ పనిలో ఉండగా ఊహించని షాక్.. గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయంలో పాము హల్చల్!



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) గొల్లప్రోలు:** మున్సిపల్ కార్యాలయంలో బుధవారం తీవ్ర కలకలం రేగింది. నిత్యం ప్రజలతో, వివిధ శాఖల అధికారుల పనులతో బిజీగా ఉండే కార్యాలయంలోకి ఒక్కసారిగా ఓ నాగుపాము ప్రవేశించడంతో అక్కడి సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పామును చూసిన ఉద్యోగులు, కార్యాలయానికి వచ్చిన ప్రజలు భయాందోళనతో కేకలు వేస్తూ భవనం వెలుపలికి పరుగులు తీశారు. దీంతో కొద్దిసేపు మున్సిపల్ కార్యాలయం గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనపై మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఆఫీస్ నడుస్తున్న భవనం చాలా పాతబడిపోయి, శిథిలావస్థకు చేరిందని వారు పేర్కొన్నారు. భవనం గోడలు, పైకప్పులు బీటలు వారడంతో అందులో ఎలుకలు పెద్ద సంఖ్యలో స్థావరాలు ఏర్పరచుకున్నాయని తెలిపారు. ఈ ఎలుకలను వేటాడే క్రమంలోనే ఇటీవలి కాలంలో తరచూ పాములు కార్యాలయంలోకి వస్తున్నాయని సిబ్బంది చెబుతున్నారు. గత కొన్ని రోజుల్లోనే ఇలా రెండు మూడు సార్లు పాములు రావడం చూసి తాము తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని ఉద్యోగులు వాపోతున్నారు.

**భయం గుప్పిట్లో విధి నిర్వహణ**

రక్షణ కరవయ్యిందంటూ ఆవేదన ప్రజాసేవలో నిరంతరం నిమగ్నమై ఉండే తాము, ప్రతిరోజూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయం గుప్పిట్లోనే విధులు నిర్వహించాల్సి వస్తోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఏ క్షణంలో ఏ మూల నుండి ఏ విషసర్పం వచ్చి కాటు వేస్తుందోనన్న భయంతో సీట్లలో కూర్చోవడానికే వణికిపోతున్నామని అన్నారు. ఈ శిథిల భవనంలో తమకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని, ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయ సిబ్బందికి తగిన రక్షణ కల్పించాలని, అలాగే భవనానికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని లేదా ప్రత్యామ్నాయ భవనంలోకి కార్యాలయాన్ని మార్చాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. బుధవారం జరిగిన ఘటనతో కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలు సైతం లోపలికి రావడానికి భయపడుతున్నారు. మున్సిపల్ పట్టణ పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రధాన కార్యాలయానికే ఈ పరిస్థితి పట్టడంపై స్థానికులు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకవర్గం స్పందించి కార్యాలయంలో ఎలుకల నివారణకు, పాములు రాకుండా ఉండేందుకు రసాయనాలు చల్లడం వంటి తక్షణ చర్యలు తీసుకోవాలని సిబ్బందితో పాటు పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నిర్దిష్ట ప్రణాళికతోనే ప్రతిభ పురస్కారాలు సాధ్యం

**కరెస్పాండెంట్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి**

**ఆదిత్య స్కూల్‌కు మూడు షైనింగ్ స్టార్ అవార్డులు**

**ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సన్మానం**



విద్యార్థులతో మాట్లాడుతున్న కరెస్పాండెంట్ వెంకట్

**ఎటపాక, జూలై 22 (ప్రజాజ్యోతి):** నిర్దిష్ట ప్రణాళికతో, క్రమశిక్షణతో చదివితేనే ప్రతిభ పురస్కారాలు సాధ్యమవుతాయని శ్రీ ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఎటపాక మండలం తోటపల్లిలోని శ్రీ ఆదిత్య స్కూల్‌లో బుధవారం ప్రతిభ పురస్కారాలు అందుకున్న విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఏడాది విద్యార్థులు చూపిన కృషి, పట్టుదలకే ఈ అవార్డులు నిదర్శనమన్నారు. మండలానికి మొత్తం నాలుగు షైనింగ్ స్టార్ అవార్డులు రాగా, వాటిలో మూడు అవార్డులు ఆదిత్య స్కూల్ విద్యార్థులు జస్వంత్, సాహిత్య, రిషిలకు రావడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, క్రమశిక్షణతో శ్రమిస్తే ఇలాంటి విజయాలు సాధించగలరని సూచించారు. అనంతరం ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో చింతూరు డివిజన్‌లో ఆదిత్య స్కూల్ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావడంతో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది విద్యార్థులు కూడా కృషి చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్న విద్యార్థులను ఘనంగా అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి మల్లిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్ నిధులతో జెడ్. కొత్తపల్లెలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**ముఖ్య అతిథిగా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి**



**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి జులై 22**మండల కేంద్రంలోనిరేకలకుంట పంచాయతీ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్)నిధులను వినియోగిస్తూ రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ముందుకు వస్తోంది. ఇందులో భాగంగా జెడ్. కొత్తపల్లె గ్రామంలో క్రీడా మైదానం నిర్మాణంతో పాటు ప్రధాన రహదారి నుంచి గ్రామంలోని అంతర్గత వీధి వరకు రోడ్డు కనెక్టివిటీ పనులను బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు సమర్థవంతంగా వినియోగించడం అభినందనీయమని అన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం గ్రామాల అభివృద్ధికి సహకరించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రేకలకుంట పంచాయతీలోని ఇతర గ్రామాల్లో కూడా అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం, రేకలకుంట పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెరుగు వీరయ్య, గుజ్జు రామాంజనేయులు, పుటాలశివాయాదవ్, పెరుగు నాగేంద్ర,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## రాంపురం రెడ్డి సోదరులు మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాల నాగి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు....

**వైసీపీ మండల వైస్ ప్రెసిడెంట్ ఆర్.ఎం సుధాకర్ రెడ్డి**

**కౌతాళం జూలై 22 ప్రజా జ్యోతి** మంత్రాలయం ముద్దుబిడ్డ రాంపురం రెడ్డి సోదరులు మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు ఆర్.ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత ఆనందంతో జరుపుకుంటున్న జన్మదిన వేడుకల్లో మీరు ఇలాగే నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో, సంతోషంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము... మీ జీవితంలో మరిన్ని అద్భుతమైన విజయాలు సాధించాలని మీ కలలన్నీ నిజం కావాలని ఆకాంక్షిస్తూ, ఉదయిస్తున్న సూర్యుని కిరణాలు... వికసిస్తున్న పూల సువాసనల .మీ జీవితంలో ఎల్లప్పుడూ వెలుగులు నింపాలని కోరుకుంటూ.... దేవుని ఆశీస్సులతో, మంత్రాలయం ప్రజలు దీవెనలతో మీకు ఈ సంవత్సరం అద్భుతంగా గడవాలని కోరుకుంటున్నాను. జీవితంలో మీరు అనుకున్న ప్రతి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షిస్తూ.... కోటి కాంతుల చిరునవ్వులతో, భగవంతుడు మీకు నిండు నూరేళ్లు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కౌతాళం వైసీపీ మండల వైస్ ప్రెసిడెంట్ రౌడూర్ ఆర్.ఎం సుధాకర్ రెడ్డి



## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు హోళగుంద పాఠశాల విద్యార్థుల ఎంపిక



**హోళగుంద,జూలై 22, ప్రజా జ్యోతి న్యూస్ –** కర్నూలు జిల్లాస్థాయిలో ఈ నెల 16వ తేదీన సిల్వర్ జూబ్లీ కళాశాల మైదానంలో నిర్వహించిన అండర్ 17 నెట్ బాల్ టోర్నమెంట్‌లో హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు ప్రతిభ కనబరిచి 3వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ టోర్నమెంట్‌లో అకిరా నందన్,మణిశంకర్, అభిరామ్, వీరేశ్,మొహమ్మద్ సుఫియాన్,అబ్దుల్ హసీబ్,సాగర్ అనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు.వీరిలో వీరేశ్ మరియు అభిరామ్ ఇద్దరు విద్యార్థులు వచ్చే నెల విజయవాడలో జరగబోయే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం విశేషమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. కబీర్ సాబ్ విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లు, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కబీర్ సాబ్, ఇంచార్జ్ యూనస్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల తరఫున అభినందనలు తెలిపారు!

## మదేరు కాలువ పూడిక తీత పనులు ప్రారంభం



**బ్రహ్మంగారిమఠం – ప్రజా జ్యోతి జులై22** మండల కేంద్రంలోని యర్రంపల్లి మదేరు నుండి గొడ్లవీడు మారుతమ్మ చెరువుకు వెళ్లే కాలువ పూడికతీత పనులను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు నీటి సంగం చైర్మన్ లగసాని వీరయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా లగసాని వీరయ్య మాట్లాడుతూ ఈ పూడికతీత పనుల ద్వారా కాలువ నీటి ప్రవాహ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడి, సాగునీరు చివరి ఆయకట్టు వరకు సకాలంలో చేరి రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని,రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు లగసాని నాగరాజు, జయరాంరెడ్డి, సుధాకర్, నాగయ్య తది తరులు పాల్గొన్నారు.

## ఒమ్మంగిలో ముద్రగడకు అశ్రునివాళి..రామిశెట్టి నాని ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**కాకినాడ జిల్లా జూలై 22 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత స్వర్గీయ ముద్రగడ పద్మనాభం మృతికి సంతాపంగా ఒమ్మంగి గ్రామంలో ఘన నివాళులర్పించారు.మండల కన్వీనర్ రామిశెట్టి బుల్లిరామకృష్ణ (నాని) ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.గ్రామంలోని ప్రజలు, యువత,ముద్రగడ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి అశ్రునయనాలతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సాదనాల అప్పారావు,కొప్పన గంగారావు,రామకుర్తి రవిబాబు,కొప్పన నాయుడు,అర్జంపూడి పెద్దకాపు,చింతపల్లి యేసు,తిరగటి మణిప్రకాష్,రామకుర్తి సత్యారాజా,బోణాల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం ప్రజాసేవ,సమాజ హితం కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన సాగించిన ఉద్యమాలు,ధైర్యసాహసాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు."ముద్రగడ భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ఆయన ఆశయాలు,పోరాట స్ఫూర్తి,సేవా భావం ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయి" అని స్మరించుకున్నారు.జోహార్ ముద్రగడ పద్మనాభం అంటూ ఘనంగా నివాళులర్పించారు.

## బార్లపూడి క్రాంతిని పరామర్శించిన సూతి వీరకృష్ణ ప్రసాద్,పాము సూరిబాబు

--రాజమండ్రిలో క్రాంతి నివాసంలో ముద్రగడ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన నాయకులు



**కాకినాడ జిల్లా జూలై 22 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కుమార్తె బార్లపూడి క్రాంతిని తిరుమాలి తాజా మాజీ సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్,ఉప్పలపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు,భారతీయ కాపు సేన రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పాము సూరిబాబు,జనసేన నాయకులు సూర్నీడి సురేష్ కుమార్,మాగాపు రాజా,పసల శివ,దాడి వేణు,సూర్నీడి వెంకట శ్రీను,బుజ్జి తదితరులు పరామర్శించారు.ఈ సందర్భంగా స్వర్గీయ ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ముద్రగడ సేవలను స్మరించుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.క్రాంతికి ధైర్యం చెప్పి కుటుంబానికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# ఎమ్మెల్యే విరుపాక్షి వాస్తవాలు మాట్లాడాలి







**టీడీపీ నాయకుల ధ్వజం**
**వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి**
**అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు**
**హోళగుందలో విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకుల వెల్లడి**

**హోళగుంద, జూలై 22,ప్రజా జ్యోతి న్యూస్:–** ఆలూరు నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని రీతిలో టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుంటే, వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షి స్వార్థ రాజకీయాల కోసం అవాస్తవాలను ప్రచారం చేయడం సరికాదని టీడీపీ మండల నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం హోళగుంద మండల కేంద్రంలో టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, సొసైటీ డైరెక్టర్ దుర్గయ్య, సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**గత పాలనలో శూన్యం.. నేడు సుపరిపాలన..!**

గత వైసీపీ ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో కనీసం ఒక్క అభివృద్ధి పని అయినా పూర్తి చేశారా? అని నాయకులు ప్రశ్నించారు. టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి బాధ్యతలు చేపట్టిన గత 8 నెలల కాలంలోనే నియోజకవర్గంలో ఊహించని రీతిలో అభివృద్ధిని చేసి చూపించారని కొనియాడారు. వైకుంఠం జ్యోతి కష్టపడి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి వైసీపీ నాయకులు సైతం లోలోపల మెచ్చుకుంటుంటే, ఎమ్మెల్యే విరుపాక్షి మాత్రం ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారన్నారు.

**ప్రత్యక్షంగా కనిపిస్తున్న అభివృద్ధి పనులు**

**30 ఏళ్ల కల నెరవేర్పు**

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న హోళగుంద – ఆదనాపురం రోడ్డు పనులను ప్రారంభించిన ఘనత వైకుంఠం జ్యోతికే దక్కుతుందన్నారు.

సిసి రోడ్ల నిర్మాణందమారుమూల మండలమైన హోళగుందలో వాల్మీకి సర్కిల్ నుంచి బస్టాండ్ వరకు, బస్టాండు నుంచి కోగిలతోట రోడ్డు వరకు, ప్రభుత్వాసుపత్రి నుండి కళాశాల వరకు ఆధునిక సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారనీ తెలిపారు.

**రోడ్ల మరమ్మతులు**

ప్రయాణికుల ఇబ్బందులను తొలగిస్తూ హోళగుంద – ఆలూరు (వయా ఎల్లార్తి), హోళగుంద – ఆలూరు (వయా సులువాయి) రహదారుల మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేశారన్నారు.ఇన్ని అభివృద్ధి పనులు కళ్లముందే కనిపిస్తుంటే ఎమ్మెల్యే విరుపాక్షికి కనపడకపోవడం విడ్డూరంగా ఉందనీ,ఇప్పటికైనా ఆధారాల్లేని విమర్శలు మానుకుని వాస్తవాలు మాట్లాడాలన్నారు.లేకపోతే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు.

# మిర్తిబట్టి కెనాల్ పై నిర్మాణాలు చేయడం తగదు

**కెనాల్, బండ్ ను ఆక్రమించడం దుర్మార్గమైన చర్య కెనాల్ పై నిర్మాణాలను అడ్డుకోకుంటే అధికారులపై ఫిర్యాదు చేస్తాం**

**భూ, ఇసుక, ఖనిజ దోపిడీ, తప్పుడు ధ్రువపత్రాలు సృష్టికర్త కూన రవికుమార్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డిని విమర్శించే హక్కు మీకు లేదు**

**48 గంటలలోగా పనులను ఆపుచేసి నిర్మాణాలు తొలగించాలి లేకుంటే 24న రైతులతో కలిసి నిర్మాణాలను తొలగిస్తాం**

**బహిరంగ సవాల్ విసిరిన ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త చింతాడ రవికుమార్**





**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :**నారాయణపురం లెఫ్ట్ మెయిన్ కెనాల్ (మిర్చిబట్టి) పై చేపడుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని, కెనాల్ పై నిర్మాణాలు చేపట్టడం దుర్మార్గమైన చర్య అని ఆమదాలవలస నియోజక వర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పేర్కొన్నారు. ఆమదాలవలస వైఎస్సార్సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త రోడ్డు జంక్షన్ లో కెనాల్ పై అక్రమంగా నిర్మాణాలు చేపట్టి అక్కడి స్థలాన్ని కబ్జా చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ చూస్తున్నారన్నారు. 60 అడుగుల మేర కెనాల్ ను కప్పేసి సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తాననడం దుర్మార్గమని చెప్పారు. కెనాల్ ను ఆక్రమిస్తుంటే అధికారులు చూస్తూ ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు.. కెనాల్ ను ఆక్రమించడంతో తోటాడలో వందల ఎకరాలు నీట మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కెనాల్ ఆక్రమణలను తొలగించి నిర్మాణాలను నిలుపుదల చేయకుంటే ఈనెల 24న వైఎస్సార్సీపీ క్యాడర్, రైతులతో కలిసి ఈ నిర్మాణాలను అడ్డుకుంటామని చింతాడ రవికుమార్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఈ అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేశామని వివరించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని చింతాడ రవికుమార్ పేర్కొన్నారు. భూ, ఇసుక, ఖనిజ దోపిడీలకు, తప్పుడు ధ్రువ పత్రాల సృష్టికర్త అయిన కూన రవికుమార్ కు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. నియోజకవర్గంలో ఇసుక దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందని చింతాడ రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తవలస నుండి రాగోలు వరకు 12 నుంచి 13 గ్రామాల రోడ్లు ఇసుక లారీల రాకపోకలతో పూర్తిగా అధ్వాన్న స్థితికి చేరిపోయిందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే హక్కు నీకు లేదంటూ మండిపడ్డారు.48 గంటల్లోగా అధికారులు స్పందించి మిర్తిబట్టి కెనాల్ పై అక్రమ నిర్మాణాలను తొలగించుకుంటే ఈనెల 24న రైతులతో కలిసి ఆ అక్రమ నిర్మాణం తొలగిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ , వైఎస్సార్సీపీ నాయకులు సురవరపు నాగేశ్వరరావు, ఖండాపు గోవిందరావు, గురుగుబెల్లి శ్రీనివాస రావు, దుంపల శ్యామలరావు, పొడుగు శ్రీనివాసరావు, పున్నాపురెడ్డి తవిటి నాయుడు, రవికాంత్, గురుగుబెల్లి నవీన్, మూడడ్ల రమణ, బిర్లంగి వరాహల నాయుడు, బూరి శ్రీరామ్ మూర్తి, బొడ్డేపల్లి మన్మధ రావు, సోంబాబు, సాకెటి శ్రీను, పొదిలాపు తిరుపతిరావు, అన్నపు కృష్ణ, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది

**– మహిళలు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి**

**– మహిళలను ప్రోత్సహించేందుకు అవసరమైన సబ్సిడీలు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి**

**– ఎమ్మెల్యే కూన రవికుమార్**





**శ్రీకాకుళం,ప్రజాజ్యోతి న్యూస్ :** శ్రీకాకుళంలో కోవే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టిక్ కుకింగ్ కాంపిటీషన్ కార్యక్రమానికి ఆముదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి కుకింగ్ ట్రైనింగ్ , వంటల పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ, మహిళల్లో ఉన్న సృజనాత్మకత, నైపుణ్యం, ఆత్మవిశ్వాసాన్ని వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. వంటకళలో ప్రతిభ చూపిన మహిళలు తమ ప్రతిభను కుటుంబానికే పరిమితం చేయకుండా, వ్యాపార అవకాశాలుగా మలచుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు.మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం, శిక్షణ, రుణాలు, సబ్సిడీలు మరియు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తోందని తెలిపారు. మహిళలు ఆహార ఉత్పత్తులు, విలువ ఆధారిత ఆహార పదార్థాల తయారీ వంటి రంగాల్లో ముందుకు వచ్చి విజయవంతమైన పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.కోవే ఆర్గనైజేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమం మహిళల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు ఔత్సాహిక పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించేలా ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోవే ఆర్గనైజేషన్ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు, మహిళా సంఘాల సభ్యులు, పోటీల్లో పాల్గొన్న మహిళలు పాల్గొన్నారు.

# తల్లికి వందనం' ప్రతి విద్యార్థికి ఒక వరం

## టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు, జూలై 22: (ప్రజా జ్యోతి)** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం రాష్ట్రంలోని పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఒక గొప్ప వరమని గొల్లప్రోలు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు కొనియాడారు. గొల్లప్రోలులో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం యొక్క ప్రాముఖ్యతను, విద్యా రంగంలో ఇది తీసుకురాబోతున్న విప్లవాత్మక మార్పులను విస్తృతంగా వివరించారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతోనే కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోందని గుండ్ర సుబ్బారావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధునిక ఆలోచనా పరిజ్ఞానం తోడుకావడంతో నేడు విద్యాశాఖ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన కొనియాడారు. ఈ పథకం యొక్క ప్రత్యేకతలను వివరిస్తూ.. పిల్లలను బడికి పంపే ప్రతి తల్లి ఖాతాలో ఏడాదికి రూ. 15,000 రూపాయలను ప్రభుత్వం నేరుగా జమ చేస్తుందని ఆయన తెలిపారు. గతంలో లాగా కాకుండా, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే.. అంతమంది పిల్లలకూ విడివిడిగా ఒక్కొక్కరికి రూ. 15,000 చొప్పున వారి తల్లి ఖాతాలో నగదు జమ చేయడం ఈ ప్రభుత్వ ఉదారతకు నిదర్శనమన్నారు. దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై చదువుల భారం పూర్తిగా తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

డబ్బులు లేక మధ్యలోనే చదువు ఆపేసే పరిస్థితి ఇకపై రాష్ట్రంలో ఉండబోదని సుబ్బారావు ధీమా వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా, అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలను కూటమి ప్రభుత్వం బలోపేతం చేస్తోందని ఆయన వెల్లడించారు. కార్పొరేట్ స్థాయి విద్యా ప్రమాణాలను సామాన్యుడికి అందుబాటులోకి తేవడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

### అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలి

నియోజకవర్గ మరియు పట్టణ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ 'తల్లికి వందనం' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుల్లో ప్రోత్సహించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాలని సుబ్బారావు పిలుపునిచ్చారు.




## హోంశాఖ మంత్రి వంగలపూడి అనితపై అంబటి రాంబాబు వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండిస్తూ ఎమ్మార్పీఎస్, విహెచ్ పీఎస్ నాయకుల నిరసన ర్యాలీ

అంబటి రాంబాబు దిష్టి బొమ్మ దహనం

అంబటి క్షమాపణలు చెప్పకపోతే రాష్ట్రం లో ఎక్కడ పోటీ చేసినా రాజకీయ సమాధి చేస్తాం

జగన్ జోక్యం చేసుకొని క్షమాపణ చెప్పించాలి, లేకపోతే మాదిగల వ్యతిరేఖి గా భావిస్తాం




**గుంతకల్లు జూలై 22 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులు వంగలపూడి అనితపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప కులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో గుంతకల్లు నగరంలో అంబేద్కర్ విగ్రహం నుండి అజంతా సర్కిల్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు దిష్టి బొమ్మ ను దహనం చేశారు. ఎల్లిపాయల ఆనంద్ మాదిగ, కసాపురం వెంకటేస్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకు రాలు పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ లోపాలు, విధానా లు గురించి విమర్శలు చేసే హక్కు ప్రతిపక్ష పార్టీలకు ఉన్నప్పటికీ, అవి విధాన పరంగా, ప్రజాస్వామ్య పరంగా ఉండేలా గానీ, ఒక కులాన్ని, వర్గాలన్నీ, ఎదుట వ్యక్తులను అవమానించేలా ఉండకూడదని విమర్శిం చారు. వేల సంవత్సరాల నుండి సామజిక వివక్షత కు గురైన మాదిగ కులం నుంచి ఇప్పుడిప్పుడే విద్య, ఉద్యోగ, రాజకీయంగా ఎదుగుతున్న మాదిగ కులానికి చెందిన వంగల పూడి అనిత రాజ్యాంగ బద్ధమైన మహిళా హోంమంత్రి గా ఉండగా, ఆమెను వ్యక్తిగతంగా కించపరిచే విధంగా మాట్లా డటం అత్యంత బాధ్యతారా హిత్యమని, ఇటువంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాజకీయ విభేదాలు ఉన్న ప్పటికీ వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు చేయడం సమాజానికి మంచిది కాదని పేర్కొన్నా రు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని హోంశాఖ మంత్రి వంగల పూడి అనిత కి, రాష్ట్ర మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, చెప్పకపోతే వైకాపా అధినేత జగన్ జోఖ్యం చేసుకొని అంబటి చేత క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. అయినా చెప్పకపోతే, జగన్ ఇలా మాట్లాడించారని అనుకోవా ల్సి ఉంటుందని, అందుకు వైసిపి రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు అరుణ్, బబ్లూ, లక్ష్మీనారాయణ, సూరి, రాజా, మహేష్, సూరి, భరత్, నవీల్, తిమ్మప్ప, నవీన్, కౌశిక్, శశి, కళ్యాణ్, దేవరాజ్, ఈశ్వర్, గోవిందరాజులు, రాజా, శివశంకర్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబటి రాంబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## 'తల్లికి వందనం' నిధుల విడుదలపై ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి హర్షం



**ఎమ్మిగనూరు జులై 22(ప్రజా జ్యోతి ):**కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం రెండో ఏడాది నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావడం పట్ల ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గవ్యాప్తంగా అర్హులైన తల్లుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా రూ. 13,000/- చొప్పున నిధులు చేరాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయ సమావేశంలో వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులకు భరోసా కల్పిస్తూ ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని అన్నారు. పథకం నిధులు సకాలంలో ఖాతాల్లో జమ అవ్వడంపై నియోజకవర్గ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గానికి చెందిన బండా. లీలావతి అనే విద్యార్థిని తల్లి, బుధవారం తన ఎస్బీఐ ఖాతాకు రూ. 13,000/- జమ అయినట్లు వచ్చిన సందేశాన్ని పంచుకుంటూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తన కుమార్తె చదువుకు ఈ సాయం ఎంతోఉపయోగపడుతుందని పేర్కొంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకం గా అందుతాయని తెలిపారు.

## తల్లికి వందనం' పేద విద్యార్థులకు ఒక వరం

### టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్



**హోళగుంద, జూలై 22,ప్రజా జ్యోతి:-** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ఒక గొప్ప వరమని తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్ కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతోనే కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అత్యంత పారదర్శకంగా ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమంది విద్యార్థులకు అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధునిక ఆలోచనా పరిజ్ఞానం తోడుకావడంతో నేడు విద్యాశాఖ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన కొనియాడారు.ఈ పథకం యొక్క ప్రత్యేకతలను వివరిస్తూ.. పిల్లలను బడికి పంపే ప్రతి తల్లి ఖాతాలో ఏడాదికి రూ.13,000 రూపాయలను ప్రభుత్వం నేరుగా జమ చేస్తుందని ఆయన తెలిపారు. గతంలో లాగా కాకుండా, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే.. అంతమంది పిల్లలకూ విడివిడిగా ఒక్కొక్కరికి రూ.13,000 చొప్పున వారి తల్లి ఖాతాలో నగదు జమ చేయడం ఈ ప్రభుత్వ ఉదారతకు నిదర్శనమన్నారు. దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై చదువుల భారం పూర్తిగా తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

డబ్బులు లేక మధ్యలోనే చదువు ఆపేసే పరిస్థితి ఇకపై రాష్ట్రంలో ఉండబోదని సుబ్బారావు ధీమా వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా, అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలను కూటమి ప్రభుత్వం బలోపేతం చేస్తోందని ఆయన వెల్లడించారు. కార్పొరేట్ స్థాయి విద్యా ప్రమాణాలను సామాన్యుడికి అందుబాటులోకి తేవడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## గర్భిణి మృతి ఘటనపై రేఖ నర్సింగ్ హోమ్, సంబంధిత వైద్యులపై కేసు నమోదు చేయాలని సీఐకి బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు



**ఎమ్మిగనూరు, జులై 22(ప్రజా జ్యోతి):** గర్భిణి జి. ఉరుకుందమ్మ మృతి ఘటనపై రేఖ నర్సింగ్ హోమ్ యాజమాన్యం, డాక్టర్ రేఖ చికిత్సలో పాల్గొన్న వైద్యులు, నర్సులు మరియు సంబంధిత సిబ్బందిపై వైద్య నిర్లక్ష్యం ఆరోపణలతో తక్షణమే కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మిగనూరు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కనిగిరి రాముడు కి లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గర్భిణి మరణానికి దారితీసిన పరిస్థితులపై పూర్తిస్థాయి విచారణ జరిపి,రేఖ నర్సింగ్ హోమ్‌లోని చికిత్స రికార్డులు, కేస్ షీట్లు, రిఫరల్ వివరాలు, అంబులెన్స్ రికార్డులు, సీసీటీవీ ఫుటేజ్ (ఉంటే) మరియు ఇతర సంబంధిత ఆధారాలను స్వాధీనం చేసుకుని, నిజానిజాలను వెలికితీయాల ని వారు డిమాండ్ చేశారు. వైద్య నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంద ర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ప్రజాసంఘాల నాయకులు తమ సంఘీభావం ప్రకటించి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని అదేవిధంగా భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ఉన్నతాధికారులకు కలిసి స్వతంత్ర డాక్టర్స్ తో విచారణ చేపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రామతీర్థం అమ్రేష్, గద్దం నాగేంద్ర, రాజేష్, నరసన్న, మాల నరసప్ప, లక్ష్మన్న, రఘు, గద్దం హుసేని బాధిత కుటుంబ సభ్యులు మాదిగుండు ఈరన్న, సునీత, వీరమ్మ, చిన్న వీరమ్మ తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు మురళీకృష్ణం రాజు పరామర్శలు

--ధర్మవరం,రాచపల్లిలో పర్యటన..

--పాస్టర్ పులి సాల్మన్ రాజుకు నివాళి



**కాకినాడ జిల్లా జూలై 22 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం, రాచపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు బుధవారం పర్యటించారు. ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ధర్మవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన జలదాని భద్రం కుటుంబాన్ని సందర్శించి, ఆయన కుమారుడు బాబితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు.భద్రం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు.రాచపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలుమూరు వాసురాజు కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబ సభ్యుల కు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం ధర్మవరం గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన పాస్టర్ పులి సాల్మన్ రాజు (బాబులు) భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్, కోలా తాతబాబు,జువ్వల దొరబాబు,యాళ్ల ఏసు బాబు,రాపా అప్పన్న, అంబటి అప్పాజీ, జువ్వల రాజు,ఎంటిపల్లి త్రిమూర్తులు,పాస్టర్ కుటుంబ సభ్యులు,స్థానిక నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లికి వందనం' పేద విద్యార్థులకు వరం

- మండల అధ్యక్షులు కాసిం వలి



**నందవరం జూలై 22(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం రాష్ట్రంలోని పేద విద్యార్థులకు గొప్ప వరమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కాసిం వలి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతోనే కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అత్యంత పారదర్శకంగా ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమంది విద్యార్థులకు అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధునిక ఆలోచనా పరిజ్ఞానం తోడుకావడంతో నేడు విద్యాశాఖ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు.ఈ పథకం ద్వారా పిల్లలను బడికి పంపే ప్రతి తల్లి ఖాతాలో ఏడాదికి రూ.13,000 రూపాయలను ప్రభుత్వం నేరుగా జమ చేస్తుందని, గతంలో లాగా కాకుండా ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే.. అంతమంది పిల్లలకూ విడివిడిగా ఒక్కొక్కరికి రూ.13,000 చొప్పున వారి తల్లి ఖాతాలో నగదు జమ చేయడం ఈ ప్రభుత్వ ఉదారతకు నిదర్శనమన్నారు. దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై చదువుల భారం పూర్తిగా తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రైవేట్ వ్యక్తులతో రిజిస్ట్రేషన్లు చేస్తే ప్రజల ఆస్తులకు ప్రమాదం

ముఖం శ్రీనివాస్ కుమార్ హెచ్చరిక



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 22 (ప్రజా జ్యోతి)** బద్వేల్ లోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదుట గత 3 రోజులుగా డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండార్స్, డిటిపి ఆపరేటర్లు మరియు సహాయకులు సామూహిక రిలే నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ముఖం శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు, డిటిపి ఆపరేటర్లు ఐక్యంగా నిరసన దీక్షలు చేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదని తెలియజేశారు. ముఖ్యంగా జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని మా ప్రధాన డిమాండ్ ఈ జీవో వల్ల రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల పైగా కుటుంబాలుకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఉంది. రిజిస్ట్రేషన్ సేవలను ప్రైవేట్ పరం చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తుల చేత రిజిస్ట్రేషన్లు జరిగితే ప్రజల ఆస్తులకు ప్రమాదం కలిగే అవకాశం ఉందని మేము జీవో నెంబర్ 396 ను వ్యతిరేకిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సీనియర్ దస్తావేజు రైటర్స్ బాలిశెట్టి వెంకటేశ్వర్లు, నరసింహారావు, లక్ష్మీనారాయణ, స్టాంపు వెండర్స్ ఆదినారాయణ, శివకుమార్, డిటిపి ఆపరేటర్లు వెంకట సుబ్బయ్య, నరసింహులు, చైతన్య, అంజాద్ భాష తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ లక్ష్యం ప్రజా సేవే..

ప్రజా దర్బార్‌లో సూర్యనారాయణ రెడ్డి




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 22 (ప్రజా జ్యోతి)** బద్వేలు నియోజకవర్గం బద్వేల్ టౌన్ ఎన్‌జీఓ కాలనీ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా దర్బార్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి,ఉమ్మడి కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పలు సమస్యలను వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే స్పందిస్తూ సేవలు అందించటమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఘనంగా హ్యాండ్‌బాల్ రీజినల్ స్థాయి పోటీల ప్రారంభోత్సవం

--పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో అంగరంగ వైభవంగా క్రీడా సంబరాలు
--22 నుంచి 24 వరకు కొనసాగనున్న పోటీలు..
--వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న క్రీడాకారులు
--ముఖ్య అతిథిగా ఆదిత్య యూనివర్సిటీ ప్రో వైస్ చాన్సలర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి



**కాకినాడ జిల్లా జూలై 22 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పెద్దాపురంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో హ్యాండ్‌బాల్ రీజినల్ స్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పోటీలు ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు కొనసాగనున్నాయి.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదిత్య యూనివర్సిటీ ప్రో వైస్ చాన్సలర్ నల్లమల్లి సతీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విద్యాలయ ప్రిన్సిపాల్ యస్ శరత్ చంద్ర కీర్తి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎన్‌సీసీ కేడెట్లు,విద్యాలయ బ్యాండ్ ట్రూప్ స్వాగత గీతాలు,పూర్ణకుంభంతో విద్యార్థులు అతిథులకు ఘన స్వాగతం పలికారు.అనంతరం వివిధ క్లస్టర్ల నుంచి వచ్చిన క్రీడాకారుల మార్చ్‌పాస్ట్, ప్లకార్డు,పతాక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ముఖ్య అతిథి సతీష్ రెడ్డి స్పోర్ట్స్ ఫ్లాగ్‌ను ఆవిష్కరించి,క్రీడా జ్యోతిని వెలిగించారు.అనంతరం రీజినల్ మీట్ ప్రతిజ్ఞ,సందేశం,పోటీల ప్రారంభ ప్రకటనతో కార్యక్రమం ముగిసింది.ఈ సందర్భంగా నల్లమిల్లి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని సూచించారు. అనంతరం అండర్-19 బాలికల విభాగంలో పోలవరం క్లస్టర్,పాలక్క క్లస్టర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను,అండర్-17 బాలుర విభాగంలో కోలార్ క్లస్టర్,చిక్ మంగళూరు క్లస్టర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లను ముఖ్య అతిథి వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ సనపల సత్యనారాయణ,పీజీటీ ఇంగ్లీష్,పీజీటీ మ్యాథ్స్ చక్రవర్తి,పీఈటీ అనూరాధ,సీహెచ్ జనార్దన్ నాయుడు, పీజీటీ హిందీ పి రామారావు,ప్రేమలత, రాజ్యలక్ష్మి,ఎం లక్ష్మణరావు, కె విజయకుమార్,కె రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతుల సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి త్వరలో పర్యటిస్తారు

-మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు వెల్లడి-



**బుట్టాయగూడెం జూలై 23(ప్రజాజ్యోతి):-** పొగాకు రైతుల సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి త్వరలో జంగారెడ్డిగూడెం ప్రాంతంలో పర్యటించనున్నట్లు పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు వెల్లడించారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై యస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించినట్లు పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా తెల్లం బాలరాజు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లోని పొగాకు రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారని, పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.రైతులను ఆదుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలాది రైతు కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయని వివరించానని తెలిపారు.దీనిపై స్పందించిన వై యస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలపై ప్రభుత్వం కుంభకర్ణుడి నిద్రలో ఉన్నట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారని అన్నారు. ంచంద్రబాబు నాయుడు తన మొద్దు నిద్రను వీడి వెంటనే పొగాకు రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారన్నారు.రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించే వరకు వారి పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.స్పష్టం రాబోయే రోజుల్లో జంగారెడ్డిగూడెం ప్రాంతంలో స్వయంగా పర్యటించి పొగాకు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటానని వై యస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు

# సబ్సిడీ ఎరువులు,విత్తనాల పేరుతో మోసం చేసిన వి ఏ ఏ పై అధికారుల విచారణ!



**హోళగుంద, జూలై 22, ప్రజా జ్యోతి న్యూస్ -** రైతులకు సబ్సిడీ ధరకు ఎరువులు, విత్తనాలు అందజేస్తామని చెప్పి లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడి మోసంచేసిన ఘటనపై వ్యవసాయ శాఖ అధికారులు విచారణ వేగవంతం చేశారు.హోళగుంద మండలం నెరణికి, లింగంపల్లి (స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డు) గ్రామాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న పరమేశ్ నాయక్,బల్దేవ్ నాయక్‌లు రెండు నెలల క్రితం నెరణికి తండా, నెరణికి, కొత్తపేట గ్రామాలకు చెందిన పలువురు రైతుల నుంచి సబ్సిడీ విత్తనాలు, ఎరువులు ఇప్పిస్తామని నమ్మబలికి భారీగా డబ్బులు వసూలు చేశారు. అయితే, నెలలు గడుస్తున్నా విత్తనాలు ఇవ్వకపోగా, తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతుండటంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.రైతుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి సదరు ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**క్షేత్రస్థాయిలో ఎ డి ఎ రాజశేఖర్ విచారణ**

ఈ మోసంపై వ్యవసాయ శాఖ అంతర్గత విచారణకు ఆదేశించింది. జిల్లా వ్యవసాయ అధికారి ఉత్తర్వుల మేరకు ఎ డి ఎ రాజశేఖర్ ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక విచారణ అధికారిగా నియమించారు.ఈ విచారణలో భాగంగా ఈ రోజు బుధవారం విచారణ అధికారి రాజశేఖర్, ఆలూరు ఎ డి ఎ చెంగల్రాయుడు మరియు హోళగుంద ఏ ఓ ఆనంద్ లోక్ దళ్ లతో కలసి బాధితులైన రైతులతో నేరుగా సమావేశమయ్యారు. నెరణికి తండా, నెరణికి, కొత్తపేట గ్రామాల్లో పర్యటించి, డబ్బులు ఇచ్చి మోసపోయిన ప్రతీ రైతు నుంచి వివరాలు, ఆధారాలను సేకరించారు.

**ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తాం**

బాధిత రైతుల నుంచి పూర్తి స్థాయి వివరాలు సేకరించడం జరిగిందనీ,ఈ విచారణకు సంబంధించిన సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారికి సమర్పించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని విచారణ అధికారి రాజశేఖర్ స్పష్టం చేశారు.ఈ విచారణతో తమకు న్యాయం జరుగుతుందని, కోల్పోయిన డబ్బులు తిరిగి వస్తాయని బాధిత రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బో అండ్ యారోవ్ సంస్థ ఆధ్వర్యంలో దేశి కోళ్ల పెంపకం గురించి అవగాహన కార్యక్రమం





**వేలేరుపాడు : 22 జూలై వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** వేలేరుపాడు లోని స్థానిక వెలుగు కార్యాలయం లో ఆంధ్ర ప్రదేశ్ పశుసంవర్ధక శాఖ, డి ఆర్ డి ఏ,వెలుగు సెర్ప్ ఆధ్వర్యంలో బొ అండ్ యారోవ్ సంస్థ వారి సమన్వయం తో దేశీ కోళ్ళు (పెరటి కోళ్ళు) పెంపకంలో ఆధునిక యాజమాన్య పద్ధతులు పైన ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా,రామ్మోహన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పెరటి కోళ్ల పెంపకం వలన ఉపయోగాలు మరియు ప్రభుత్వం పెరటి కోళ్లను పంపిణీ మహిళలకు చేయనున్నారని పేర్కొన్నారు ,ఈ దేశి కోళ్లను ప్రభుత్వం ఆధ్వర్యంలో బో అండ్ అరోవ్ సంస్థ ద్వారా పంపిణి చేస్తారని చెప్పారు,ఏ పి డి సాయి బుచ్చా రావు మాట్లాడుతూ దేశి కోళ్లు పెంచుతూ ప్రస్తుత వర్షా భావా పరిస్థితులలో అదనపు ఆదాయం సులభం గా పొందవచ్చునని తెలిపారు, ఈ కార్యక్రమం లో డా.తారకేశ్వరరావు పెదవేగి పశువైద్యులు ,కోళ్ల పెంపకం, వ్యాధి లక్షణాలు టీకాలు మరియు ఆహార ఉపయోగాల పైన పూర్తి వివరాలతో శిక్షణ ఇవ్వగా ,పశువైద్యాధికారి డా సాయి రామ్ పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబానికి పౌష్టికాహారం అందించవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ పి డి రాజబాబు , వెలుగు సెర్ప్ అధికారులు, బో అండ్ అరోవ్ సి ఈ వో మణికంఠ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు మహిళారైతులు, డ్వాక్రా సంఘలా మహిళలు, బుక్ కీపర్స్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 24 న జరిగే విద్యాసంస్థల రాష్ట్ర వ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలి

పి డి ఎస్ యు పిలుపు-




**బుట్టాయగూడెం జూలై 22(ప్రజాజ్యోతి):-** ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నుండి పార్లమెంట్ వరకు శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిపై పోలీసులు అత్యంత కర్కశంగా లాఠిఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 24 వ తారీఖున దేశవ్యాప్త విద్యాసంస్థలు బంద్ ను జయప్రదం చేయాలని బుధవారం బుట్టాయిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ మాట్లాడుతూ 2026 నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ వలన లక్షలాది మంది విద్యార్థులు అన్యాయానికి గురయ్యారన్నారు. నీట్ పరీక్ష నిర్వహిస్తున్న జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ ( ఎన్ టి ఏ) అసమర్థత వలన పేపర్ లీకేజ్ లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రతి ఏటా పరీక్ష పేపర్లు లీకేజీలు జరుగుతున్నప్పటికీ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత హేయమైన చర్య అని ఆయన అన్నారు.కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని,జాతీయ టెస్టింగ్ ఏజెన్సీను రద్దు చేయాలని ఈ బంద్ జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ బంద్ కి విద్యాసంస్థలు,విద్యార్థులు,తల్లిదండ్రులు, యువకులు ప్రజలు సహకరించి పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కుంజా జంపన్న,గుండి తేజ, వంజం కుమార్, బోడిక అభిరామ్, మడివి నాగబాబు, నడపాల సాయికుమార్ రెడ్డి, వంజం చరణ్, కోటం సంతోష్, చిచ్చోడి మంగరాజు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

వైఎస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసీత్



**గుంతకల్లు జూలై 22 (ప్రజా జ్యోతి):** వైస్సార్సీపీ మాజీ శాసన సభ్యులు,గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ వై. వెంకటరామి రెడ్డి ఆదేశాల మేరకు వైవీర్ క్యాంప్ కార్యాలయంలో వైస్సార్సీపీ యువజన విభాగం సమావే శం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ ఢిల్లీ జనతార్ మంతర్ వద్ద తమ భవిష్య త్తును కాపాడాలని, విద్యా వ్యవస్థలో పారదర్శకత, మార్పులు తీసుకురావాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువ తపై పోలీసులు బలప్రయో గానికి పాల్పడటాన్ని వైఎస్సార్సీపీ యువజన విభాగం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అణచివే యడం అత్యంత దురదృష్ట కరం అన్నారు. నీట్ పేపర్ లీక్ ఘటన దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమా డింది.వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన ఈ ఘటనకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని, విద్యార్థులకు న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తూ ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్నప్ప టికీ,ఈ అత్యంత కీలకమైన అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికీ స్పందించకపోవడం విచారకరం అన్నారు. దేశ భవిష్యత్తైన యువత ఆవేద నను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా డీఎస్సీ,నిట్ పోటీ పరీక్షల నిర్వహణపై అనేక ఆరోపణలు,సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను నిర్ధారిం చడం, అవసరమైతే సమగ్ర విచారణ చేపట్టడం, అక్రమాలు లేదా నిర్లక్ష్యం జరిగి ఉంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ సమావేశంలోలి వైస్సార్సీపీ యువజన విభాగం పట్టణ అధ్యక్షులు బోయ మనోజ్ కుమార్,ప్రధాన కార్యదర్శి బోయ ప్రశాంత్,పట్టణ కార్యదర్శులు కురువ అనిల్ కుమార్,షేక్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



## గేటెడ్ కమ్యూనిటీలో లవ్

ఒక గేటెడ్ కమ్యూనిటీలో జరిగే రొమాంటిక్ థ్రిల్లర్ కథతో రూపొందిన చిత్రం 'అదే నీవు అదే నేను'. కొండల్ దర్శకత్వంలో గోవిందు కాంగ్రేగుల నిర్మించారు. 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో రెండు విభాగాల్లో అవార్డులు సాధించిన 'కమిటీ కుర్రోళ్లు'లో నటించిన త్రినాథ్ వర్మ, యశ్వంత్ పెండ్యాల, 'సిద్ధార్థ్ రాయ్' సినిమా ఫేమ్ తన్వీ నేగి, సహర్ కృష్ణన్ హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని ఈ నెల 31న విడుదల చేయనున్నట్లు బుధవారం చిత్రబృందం ప్రకటించింది. "మంచి రొమాంటిక్ థ్రిల్లర్ కథాంశంతో కొండల్ తెరకెక్కించిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది" అని నిర్మాత పేర్కొన్నారు.

## తెలంగాణ గ్రామీణ కథ

తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో రూపొందిస్తున్న యాక్షన్ డ్రామా 'మారెమ్మ'. ఈ సినిమా ద్వారా రవితేజ సోదరుడి తనయుడు.. మాధవ్ హీరోగా పరిచయమవుతున్నాడు. మంచాల నాగరాజ్ దర్శకుడు. సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. +వశీస్త్రతీఖుజూష్ట్రఱఙ =వటవతీవఱఙవ ఇందులో మాధవ్ యాక్షన్‌మోడ్‌లో కనిపిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను ఆవిష్కరిస్తూ బలమైన భావోద్వేగాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, యాక్షన్ ఘట్టాలు హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. దీపా బాలు, వినోద్‌కుమార్, వికాస్ వశిష్ట తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ప్రశాంత్ ఆర్ విహారి, నిర్మాత: మయూర్ రెడ్డి, దర్శకత్వం: మంచాల నాగరాజ్.



## ముచ్చటగా మూడోసారి?





అగ్ర కథానాయిక పూజాహెగ్డే తెలుగులో పూర్వవైభవం కోసం గట్టి ప్రయత్నాలే చేస్తున్నది. ప్రస్తుతం తెలుగులో దుల్కర్‌సల్మాన్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తున్నదీ భామ. శర్వానంద్ 'జార్జ్‌క్రిష్' చిత్రంలో ఆమెనే కథానాయిక అని ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో పూజాహెగ్డే టాలీవుడ్‌లో మరో భారీ ఆఫర్‌ను దక్కించుకున్నట్లు తెలిసింది. అగ్ర హీరో అల్లు అర్జున్‌తో ఈ సొగసరి ముచ్చటగా మూడోసారి జోడీకట్టబోతున్నదని వార్తలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం అల్లు అర్జున్ సైన్స్ ఫిక్షన్ 'రాకా'లో నటిస్తున్నారు. అట్లీ దర్శకుడు. ఈ సినిమా పూర్తయిన తర్వాత లోకేష్ కనకరాజ్ డైరెక్షన్‌లో బన్నీ సినిమా కన్‌ఫర్మ్ అయిన విషయం తెలిసిందే. ఈ సినిమా తాలూకు అధికారిక ప్రకటన కూడా వెలువడింది. ఇందులో పూజాహెగ్డే కథానాయికగా ఖరారయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఫిల్మ్‌నగర్ టాక్. గతంలో అల్లు అర్జున్-పూజాహెగ్డే జోడీ 'డీజే' 'అల వైకుంఠపురములో' వంటి హిట్ చిత్రాల్లో కలిసి నటించారు.

## చెన్నైతో ఉన్న అనుబంధం గుర్తుకొచ్చింది



'ఈ సినిమా టైటిల్ వినగానే నేనొక్కసారిగా ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్లిపోయాను. చెన్నైతో నాకున్న అనుబంధం, ప్రేమ గుర్తుకొచ్చింది. నిజంగా ఈ టైటిల్‌లో ఏదో మ్యాజిక్ ఉంది. నన్ను స్ఫూర్తిగా తీసుకొని అభిమానులు ప్రయోజకులు అయితే అంతకుమించిన ఆనందం ఉండదు. ఈరోజు వేదిక మీద అందరూ నా అభిమానులు ఉండటం సంతోషంగా ఉంది' అన్నారు మెగాస్టార్ చిరంజీవి. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన 'చెన్నై లవ్‌స్టోరీ' చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కిరణ్ అబ్బవరం, శ్రీగౌరిప్రియ జంటగా నటించిన ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకుడు. ఎస్‌కేఎన్, సాయిరాజేష్ నిర్మాతలు. ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ 'ఈ చిత్ర నిర్మాత ఎస్‌కేఎన్ నా అభిమానిగా హైదరాబాద్‌కు వచ్చి.. సినిమాల మీద ప్రేమతో నిర్మాతగా ఎదిగారు. ఇక సాయిరాజేష్ మంచి సినిమాలు తీయడమే కాకుండా నేషనల్ అవార్డ్ పొందడం ఆనందంగా ఉంది. నిజంగా ఇలాంటి అభిమానుల్ని చూసి గర్విస్తున్నా. కిరణ్ అబ్బవరం మన పక్కింటి అబ్బాయిలా ఉంటాడు. నాలుగైదు సినిమాలతో మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు' అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ 'చిరంజీవి అన్నది పేరు కాదు. అది నాకో ఎమోషన్. ఈ వేదికలో ఆయన ముందునిల్చొని మాట్లాడటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నా. ఈ సినిమాలో నేను పోషించిన స్టీవెన్ అనే పాత్ర నా వ్యక్తిగత జీవితానికి కూడా బాగా కనెక్ట్ అయింది' అని చెప్పారు. తన కెరీర్‌లోనే బెస్ట్ పాత్రను పోషించానని కథానాయిక శ్రీగౌరిప్రియ ఆనందం వ్యక్తం చేసింది

## కల్యాణ్‌రామ్ కొత్త సినిమా



ప్రస్తుతం వెంకటేష్‌తో కలిసి ఓ మల్టీస్టారర్ సినిమాలో నటిస్తున్నారు కల్యాణ్‌రామ్. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటున్నది. ఇదిలావుండగా కల్యాణ్‌రామ్ మరో సినిమాకు ఓకే చెప్పారని తెలిసింది. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు తెరకెక్కించబోతున్న ఈ చిత్రానికి పరశు రామ్ దర్శకత్వం వహిస్తారని సమాచారం. 'ఫ్యామిలీ స్టార్' పరాజయంతో దర్శకుడు పరశురామ్ కెరీర్‌కు కాస్త బ్రేకిచ్చారు. తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఓ యూనిక్ పాయింట్‌తో కథను సిద్ధం చేశారని తెలిసింది. దీనిని కల్యాణ్‌రామ్‌కి వినిపించగా ఆయన సానుకూలంగా స్పందించారని ఫిల్మ్‌నగర్ టాక్ వినిపిస్తున్నది. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,